RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 202 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 24, నవంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

పాలనా సంస్కరణలతో


## మెరుగైన పాలన

యాసంగి రైతుబంధుకు సమాయత్తం

4న కెసిఆర్ పర్యటనపై సమీక్షించిన మంత్రులు

**మహబూబ్‌నగర్,నవంబర్23(ప్రజామంటలు):** యాసంగికి రైతుబంధు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్త మవుతోందని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సమీకృత కార్యాలయాల సముదాయం ఏర్పాటు మిగతా... 2లో





# రాముడి పేరుతో... బీజేపీ రౌడీయిజం

- ఐటీ, ఈడీ ఏది వచ్చినా నిలబడి కొట్లాడుతాం
- బీజేపీలో గెలిచేవాళ్లు లేరు కాబట్టి నేతలను గద్దల్లా తన్నుకుపోతుంది
- సిట్ విచారణకు రావడానికి బీఎల్ సంతోష్ కు ఎందుకు భయం
- బీజేపీది రాముడు పేరు చెప్పి రౌడీయిజం చేసే పద్ధతి
- కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత

**ఎల్లారెడ్డి,నవంబర్23((ప్రజా మంటలు):** భారతీయ జనతా పార్టీ ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను తమపైకి ఉసిగొల్పినా భయపడే ప్రస్తకే లేదని తేల్చిచెప్పారు. భయపడే తత్వం తెలంగాణ ప్రజల్లో లేదని, నిలబడి కొట్లాడుతామని స్పష్టం చేశారు. రాజకీయంగా బలంగా ఎదిగిన పార్టీ నాయకులను గద్దల్లాగా ఎత్తుకు పోవాలన్న ఆలోచన తప్ప బిజెపి కి ఇంకోటి ఏమీ లేదని స్పష్టం చేశారు. రాముడి పేరు చెప్పాలి రౌడీయిజం చేయాలి అన్నది బిజెపి పద్ధతి అని మండిపడ్డారు. ఏం చేసుకున్నా భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బుధవారం రోజున కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీమతి కల్వకుంట్ల కవిత ప్రసంగిస్తూ..."అసలు బీజేపీ వాళ్లకు రాష్ట్రంలో ఏం పని ? 'రామ్ రామ్ జాప్న.. పరాయి లీడర్ ఆప్నా' అనేదే బిజెపి పని. ఆ పార్టీకి ఒక నాయకుడు లేడు. ఒక సిద్ధాంతం లేదు. వాళ్లు ప్రజలలో లేరు. వాళ్లలో పనిచేసిన వాళ్ళు ఎవరూ లేరు కాబట్టి ఎన్నికల్లో పోటీ చేయడానికి బీజేపీకి నాయకులు లేరు. పోటీ చేసినా వాళ్లు ఎన్నికల్లో గెలువరి భావించి కాంగ్రెసు, టిఆర్ఎస్ వంటి పార్టీల్లో పెద్ద లీడర్లపై కేసులు పెట్టి, ఐటీ దాడులు చేయించి ప్రలోభావాలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపిలో చేరకపోతే ఈడీ,ఐటీ సంస్థలను ఉసిగొల్పుతున్నారు. దేన్ని ఉసిగొలిపిన తెలంగాణ ప్రజలు భయపడే వాళ్ళు కాదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎవరినీ వదిలిపెట్టకుండా మన దగ్గర గత నెల రోజులుగా ఐటి దాడులను చేస్తున్నారు. అయినా ఏం భయం లేదు. చట్టబద్ధంగా వ్యాపారాలు చేస్తున్నారు.అధికారులు వివరాలు అడిగితే ఇస్తాం,పత్రాలు ఇస్తాం చూసుకోండి అంతేగాని దాంట్లో భయపెట్టేదేముంది ? ప్రచారం చేసుకోవడానికి ఏముంది? ఎందుకోసం మిగతా... 5లో



## బెంగాల్ గవర్నర్‌గా సివి ఆనందబోస్ ప్రమాణం

**కోల్‌కతా,నవంబర్23(ఆర్ఎన్ఎ):** పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా సీవీ ఆనంద బోస్ బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు న్యాయమూర్తి ప్రకాశ్ శ్రీవాస్తవ.. ఆనంద బోస్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి బెంగాల్ సీఎం మమత బెనర్జీ, స్పీకర్ బిమన్ బెనర్జీ, మంత్రులు హాజరయ్యారు. 1977 బ్యాచ్ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన బోస్.. ఈ నెల 17 న పశ్చిమబెంగాల్ కొత్త గవర్నర్ నియమితులయ్యారు. బుధవారంఆయన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నంద్ బోస్ గతంలో ఐఏఎస్ అధికారిగా పలు జిల్లాల్లో కలెక్టర్ గా .. కేంద్రంలోని పలు మంత్రిత్వ శాఖల్లో సెక్రటరీ, ప్రిన్స్ పల్ సెక్రటరీ, యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ .. చీఫ్ సెక్రటరీ తదితర కీలక బాధ్యతలను నిర్వర్తించారు. విద్య, అటవీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి శాఖల్లో కూడా ఆనంద బోస్ సేవలందించారు.



రాజ్యాంగంలోని ఆర్టికల్ 200లో

## సవరణలు చేయాలి

- " ఆజ్ సూన్ ఆజ్ పాసిబుల్ " ను " విత్ ఇన్ 30 డేస్ " గా మార్చాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్ నవంబర్ 23 (ప్రజా మంటలు):** గవర్నర్ల నిర్వాకం వల్ల దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయని, బిజెపియేతర (నాన్ బిజెపి) ప్రభుత్వాలను గవర్నర్లు ఇక్కట్ల పాలు చేస్తున్నరని లా కమిషన్ చైర్మన్ రితురాజ్ ఆవస్తి కి రాసిన లేఖలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ వివరించారు. ఈ మేరకు సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని లా కమిషన్ చైర్మన్ ఆవస్థి ని బోయినపల్లి వినోద్ కుమార్ కోరారు. మిగతా... 2లో

రెండోరోజూ మంత్రి మల్లారెడ్డి నివాసాల్లో

## ఐటీ సోదాలు

- కాలేజీలు, ఆస్పత్రి, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు
- ఛాతీనొప్పితో మల్లారెడ్డి కొడుకు ఆస్పత్రిలో చేరిక
- తన కొడుకుని హింసించారని ఆరోపించిన మంత్రి
- విద్యాసంస్థలతో ప్రజాసేవ చేస్తున్నానని మల్లారెడ్డి వెల్లడి



**హైదరాబాద్,నవంబర్23 (ప్రజా మంటలు):** కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి నివాసంలో ఐటీ సోదాలు రెండో రోజు కొనసాగాయి. పన్ను ఎగవేత ఫిర్యాదులు రావడంతో స్పందించిన ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తు న్నారు. మల్లారెడ్డి నివాసంతో పాటు ఆయన కొడుకులు మహేందర్ రెడ్డి, భద్రారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, వియ్యంకుడు లక్ష్మా రెడ్డి, సోదరుడు గోపాల్ రెడ్డి నివాసాల్లోనూ అధికారులు బృందాలుగా ఏర్పడి సోదాలు చేస్తున్నారు. మల్లారెడ్డికి చెందిన పలు విద్యా సంస్థల్లోనూ అధికారుల తనిఖీ కొనసాగుతోంది. దాదాపు 400 మంది ఐటీ అధికార్లు 65 బృందాలుగా ఏర్పడి సోదాలు

అటవీ అధికారిది ముమ్మాటికీ

## ప్రభుత్వ హత్యే...!

పోడు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

తెలంగాణలో రక్తం పారిస్తున్న సిఎం కెసిఆర్

బహిరంగ లేఖలో విమర్శలు గుప్పించిన రేవంత్

**హైదరాబాద్,నవంబర్23(ప్రజా మంటలు):** పోడు సమస్యల పరిష్కారంలో టీఆర్ఎస్ సర్కార్ ఫెయిల్ అయ్యిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేతగాని తనం వల్లే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. శ్రీనివాస రావు హత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో పచ్చని భూముల్లో కేసీఆర్ నెత్తురు పారిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఎనిమిదేళ్లగా పోడు సమస్యలు పరిష్కరించకుండా..కేసీఆర్ తాత్సారం చేస్తున్నారని తెలిపారు. ఓ వైపు భూములకు పట్టాలిస్తామంటూనే.. ఫారెస్ట్ అధికారుల్ని గిరిజనులపైకి సర్కార్ ఉసిగొల్పుతోందని ధ్వజమెత్తారు. సీఎం చేతగాని తనం వల్లే అటవీ శాఖ అధికారులు, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనుల మధ్య నిత్యం చిచ్చు రేగుతోందన్నారు.పోడు భూములకు పట్టాలిచ్చే కార్యాచరణను వెంటనే ప్రకటించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ లోపు పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులు, ఆదివాసీల జోలికి వెళ్లకుండా అధికారులకు అదేశాలివ్వాలన్నారు. విధులు నిర్వహిస్తున్న



అధికారులకు భద్రత కల్పించాలన్నారు. అటవీ అధికారుల డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వెంటనే పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పోడు భూములకు పట్టాలిచ్చే కార్యాచరణను వెంటనే ప్రకటించాలని మిగతా... 2లో

## స్వగ్రామంలో ఫారెస్ట్ అధికారి అంత్యక్రియలు

- పాడెమోసిన మంత్రులు ఇంద్రకరణ్, పువ్వాడ
- శ్రీనివాసరావు హంతకులను వదలబోమని వెల్లడి
- ప్రభుత్వ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- హాజరైన అటవీశాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగులు



**ఖమ్మం,నవంబర్23:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయల దాడిలో మృతిచెందిన ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీనివాసరావు పార్థివదేహానికి మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం మిగతా... 2లో


మరింత సజావుగా

## సుప్రీం కార్యకలాపాలు

- నాలుగు ప్రత్యేక ధర్మాసనాలను ఏర్పాటు
- ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్



**న్యూఢిల్లీ,నవంబర్23(ప్రజా మంటలు):** సుప్రీంకోర్టు పనితీరు మరింత సజావుగా, సాఫీగా సాగేందుకు వీలుగా నాలుగు అంశాలపై విచారణ చేపట్టేందుకు నాలుగు ప్రత్యేక ధర్మాసనాలను ఏర్పాటు చేస్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ బుధవారంనాడు తెలిపారు. వచ్చేవారం నుంచి ఈ ప్రత్యేక బెంచ్‌లు విచారణ ప్రారంభిస్తాయని చెప్పారు. క్రిమినల్ అంశాలు, ప్రత్యక్ష-పరోక్ష పన్నుల అంశాలు, భూఆక్రమణలు, మోటార్ యాక్సిడెంట్ లకెయిమ్స్‌ను ఈ ప్రత్యేక ధర్మాసనాలు విచారిస్తాయని తెలిపారు. మిగతా... 2లో






భక్తి శ్రద్ధలతో ధర్మపురిలో

## గోదావరి హారతి

- కార్తీక చివరిరోజు గోదావరికి మంత్రి మహా హారతి
- పాల్గొన్న సంక్షేమ శాఖల మంత్రి

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి నవంబర్ 23 (ప్రజా మంటలు):** కార్తీక మాస చివరి దినం బుధవారం పవిత్ర దినాన రాత్రి ధర్మపురి క్షేత్రంలో గోదావరి నదికి మహా హారతి మిగతా... 2లో



## 20 ఏళ్లలో గుజరాత్ ఎంతో మార్పు కనిపిస్తోంది

- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**అహ్మదాబాద్,నవంబర్23(ప్రజా మంటలు):** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ .. ప్రచారంలో బీజేపీ దూకుడు పెంచుతోంది. తాజాగా ప్రధాని మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెహసానాలో ఎన్నికల ప్రచారంలో మిగతా... 2లో

కొత్త పార్లమెంట్ భవనానికి

## తుది మెరుగులు

- సమావేశాలు ఎక్కడ అన్నది స్పీకర్ నిర్ణయం
- పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్

**న్యూఢిల్లీ,నవంబర్23:** కొత్త పార్లమెంట్ భవనానికి తుది మెరుగులు దిద్దుతున్నామని, రాబోయే శీతాకాల మిగతా... 2లో



## ఎలక్షన్ కమిషనర్ నియామక వ్యవస్థపై సుప్రీం సందేహం

### వివరాలు అందించాలని కేంద్రానికి సూచన

**న్యూఢిల్లీ,నవంబర్23:** రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులను ఎలక్షన్ కమిషనర్‌గా ఎంపిక చేయడమే సరైనదంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అనే ఉన్నత స్థానం రాజకీయ ప్రభావం నుంచి రక్షించబడాలి. స్వతంత్రంగా ఉండాలి. కానీ, అలా జరగడం లేదని ధర్మాసనం పేర్కొంది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి ప్రస్తుతం నడుస్తున్న వ్యవస్థ సరికాదని.. కొలీజియంలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై బుధవారం జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ సి.టి.రవికుమార్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. వ్యవస్థ సరిగా లేదని చెప్పడం లేదని, అయితే పారదర్శక నియామక ప్రక్రియ ఉండాలని ధర్మాసనం సూచించింది. ఇప్పుడున్న రోజుల్లో కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా.. ఆ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలనుకుంటోందని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం కూడా అన్ని విషయాల్లో తమకు 'యస్' అంటూ తలూపే వ్యక్తినే సిఇసిగా నియమిస్తోందని ధర్మాసనం పేర్కొంది. అప్పుడు అది స్వతంత్ర సంస్థ ఎలా అవుతుందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఉదాహరణకు.. ప్రధానమంత్రికి వ్యతిరేకంగా ఏమైనా ఆరోపణలు వస్తే.. సిఇసి ప్రధానిపై చర్యలు తీసుకోగలరా? అని ప్రశ్నించింది. చర్యలు తీసుకోలేకపోతే .. అప్పుడు అది వ్యవస్థను నిర్వీర్యం చేసినట్లు కాదా? ఇప్పుడున్న పరిస్థితుల్లో అవసరమైతే ప్రధానిపై చర్యలు తీసుకునే సిఇసి కావాలి. అందుకే, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి నియామకం కోసం సమ్మిళిత ప్రక్రియ అవసరం. ఈ నియామకం కోసం ఏర్పాటు చేసే కమిటీలో సిజెఐను కూడా సభ్యుడిగా చేర్చాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

### రాజ్యాంగంలోని ఆర్టికల్ 200లో

## సవరణలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200లో సవరణలు చేయాల్సిన ఆవశ్యకత తక్షణంగా అవసరం ఉందని, ఆర్టికల్ 200 లో " ఆజ్ సూన్ ఆజ్ పాసిబుల్ " అనే పదాన్ని గవర్నర్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అసెంబ్లీలో కౌన్సిల్లో ఆమోదించి గవర్నర్ లకు క్లియరెన్స్ కోసం పంపితే.. ఈ పదాన్ని ఉపయోగించుకొని నెలల తరబడి బిల్లులను క్లియర్ చేయకుండా గవర్నర్లు పెండింగ్ లో ఉంచుతున్నారని వినోద్ కుమార్ ఆ లేఖలో పేర్కొన్నారు.
" ఆజ్ సూన్ ఆజ్ పాసిబుల్ " పదాన్ని మార్చేసి " విత్ ఇన్ 30 డేస్ " గా చేయాలని, ఇలా చేయడం వల్ల ఆయా రాష్ట్రాల గవర్నర్లు.. ఆయా రాష్ట్రాల బిల్లులను నిర్ణీత గడువులోగా క్లియర్ చేయడమో.., తిరస్కరించడమో.., లేదా రాష్ట్రపతికి పంపే పరిస్థితులు ఉంటాయని, ఆర్టికల్ 200 లో సవరణలు చేయకుంటే ఆయా రాష్ట్రాల గవర్నర్లు.. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలను ఇబ్బందుల పాలు చేసే ఆస్కారాలు కొనసాగుతూనే ఉంటాయని వినోద్ కుమార్ అన్నారు.
రూపొందిన సందర్భంలో రాజ్యాంగ నిర్మాతలు రాసిన ఆర్టికల్ 200 లో " ఆజ్ సూన్ ఆజ్ పాసిబుల్ " అనే పదాన్ని గవర్నర్లు తమకు అనుకూలంగా మలుచుకుంటారని ఊహించలేకపోయి ఉండవచ్చు అని, గవర్నర్ల పాత్రపై రాజ్యాంగ నిర్మాతలకు అప్పట్లోనే ఏమాత్రం అనుమానాలు వచ్చినా. ఆర్టికల్ 200 లో వేరే రకంగా రాసి ఉండేవారు అని వినోద్ కుమార్ అన్నారు.
కేవలం బిజెపియేతర ( నాన్ బిజెపి ) రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రమే గవర్నర్లు ఇక్కట్ల పాలు చేస్తున్నారని, బిజెపి పాలిత రాష్ట్రాల ప్రభుత్వాలకు గవర్నర్లు సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని, రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 1,062 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించి క్లియరెన్స్ కోసం గవర్నర్ కు పంపగా.. కొన్ని నెలలు గడుస్తున్నా ఆ బిల్లు పెండింగ్ లోనే ఉందని వినోద్ కుమార్ తెలిపారు.
గవర్నర్లతో ఇలాంటి పరిస్థితులు దేశంలోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయని, ఈ పరిస్థితులు పూర్తిగా మారాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో ఆర్టికల్ 200 లో సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని లా కమిషన్ చైర్మన్ అవస్తి కి రాసిన లేఖలో వినోద్ కుమార్ కోరారు.





### భక్తి శ్రద్ధలతో ధర్మపురిలో

## గోదావరి హారతి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక పూజాదులలో పాల్గొని నదీమ తల్లికి సంప్రదాయ రీతిలో మహా హారతి సమర్పించారు. కార్తీక బహుళ అమావాస్య పర్వదిన సందర్భంగా, ధర్మపురి క్షేత్రంలో గోదావరి నది వద్ద కార్తీక దీపారాధనా మహోత్సవం రాత్రి నేత్ర పర్వంగా జరిగింది. కార్తీక మాస చివరి రోజైన అమావాస్య అపురూప సన్నివేశ నేపథ్యంలో దేవస్థాన ఆస్థాన వేదపండితులు బజ్జా రమేశ శర్మ రూపశిల్పిగా, వినూత్నంగా క్షేత్రంలో ఏర్పాటు చేసిన, అరుదైన, అపురూప సన్నివేశ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలాది దీపాలంకరణలకు అనూహ్య స్పందన లభించింది. వేద పండితులు, అర్చకులు, సిబ్బంది నిర్వహించగా, మహిళలు, పలు పాఠశాలల విద్యార్థులు దీపాల అలంకరణకు సహకరించారు. అమావాస్య రాత్రి మునుముందుగా గోధూళి ముహూర్తాన దేవస్థానం ఇఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, ఆస్థాన వేద పండితులు బజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, నంబి శ్రీనివాసా చార్య, నంబి అరుణ్, ప్రవీణ్, సూపరింటెంటెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థానం పునరుద్ధరణ కమిటీ ఛైర్మన్ ఐ.రామయ్య, సభ్యులు, వివిధ ఆలయాల అర్చకులు, మహిళలు, సువాసినులు, సిబ్బంది భక్తులు దేవస్థానం వద్దనుండి మంగళ వాద్యాలు తోడు రాగా గోదావరి నదికి ఊరేగింపుగా వెళ్ళారు. గోదావరి నదీ మాతకు ప్రత్యేక పూజలనరించి మంగళ హారతి, మంత్ర పుష్ప నీరాజనాది క్రతువులు నిర్వహించిన అనంతర సనాతన సాంప్రదాయ రీతిలో నది నీటిలో కార్తీక దీపాలను దొప్పలలో వెలిగించి వదిలిం పెట్టారు.

**అభివృద్ధిలో సహకరించాలని మొక్కుకున్నా! మంత్రి కొప్పుల**

ధర్మపురి క్షేత్రం దేవస్థానం కోట్లాది నిధులతో అభివఅద్ధి పథంలో పగనిస్తున్నదని, సదరు అభివఅద్ధిలో స్థానికుల సహకారం సంపూర్ణంగా ఉండేలా చూడాలని గోదావరి మాతకు మొక్కుకున్నానని మంత్రి ఈశ్వర్ అన్నారు. అనుదినం హారతి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరిన సందర్భంలో మంత్రి ఈ విధంగా స్పందించారు.

**ముగిసిన కార్తీక మాసోత్సవాలు**

పుణ్య తీర్థము, ప్రాచీన క్షేత్రమైన ధర్మపురిలో కార్తీక మాసోత్సవ వేడుకలు ఘనంగా ముగిసాయి. చివరి రోజైన బుధ వారం గోదావరిలో కార్తీక మాస ముగింపు సందర్భంగా అత్యధిక సంఖ్యాకులైన భక్తులు, యాత్రికులు పవిత్ర నదీ స్నానాలకై తరలి వచ్చారు. ప్రధానంగా కార్తీక మాస చివరి రోజు, అమావాస్య నాడు సుదూర ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులు మరియు ప్రైవేటు వాహనాలలో భక్తులు అరుదెంచారు. కార్తీక మాసంలో నదీ స్నానమాచరిస్తే నరక బాధలుండవనే విశ్వాసంతో నెల రోజుల ఉదయాత్పూర్వ స్నానాలకు ముగింపు పలికేందుకు, చివరి రోజు ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలతో, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దీపా రాధన గావించి, దొప్పలలో దీపాలను వెలిగించి, నదినీటిలో వదిలి పెట్టారు. నదీమ తల్లికి మొక్కులు చెల్లించు కున్నారు. శివాల యంలో రావిచెట్టుకు పూజలు చేశారు. ప్రధానాలయాలలో ఈ సందర్భంగా ఉదయం పంచోపనిష యుక్త అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పూజలు, నిత్య కళ్యాణ అది కార్యక్రమాలు, నిత్య కళ్యాణ దాతల పేరున అర్చనలు, షోడశోపచార విధివిధాన పూజలు నిర్వహించగా, భక్త జనం ప్రత్యేక పూజులలో పాల్గన్నారు. దేవస్థానం ఎసి,ఇఓ శ్రీనివాస్, ఆస్థాన వేద పండితులు బజ్జా, రమేశ శర్మ, ముత్యాల శర్మ, అర్చక పౌరోహితులు బజ్జా సంతోష్ శర్మ, సంపత్ కుమార శర్మ, రాజగోపాల్ శర్మల సహకారంతో ఆలయాల అర్చకులు వేదోక్త సాంప్రదాయ రీతిలో పూజలను నిర్వహించారు. మంత్రి సతీమణి స్నేహలత, దేవస్థానం పునరుద్ధరణ కమిటీ ఛైర్మన్ రామయ్య, ఈఓ శ్రీనివాస్, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, ధర్మపురి, బుగ్గారం జెడ్పీటీసీ లు అరుణ, రాజేందర్, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాజేశ్ కుమార్, పునరుద్ధరణ కమిటీ సభ్యులు, వేద పండితులు, అర్చకులు, నాయకులు, పాల్గన్నారు.

### రెండోరోజూ మంత్రి మల్లారెడ్డి నివాసాల్లో

## ఐటీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు. మల్లారెడ్డి గత 10ఏండ్లుగా చెల్లించిన ఐటీ రిటర్న్స్ పై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో రూ.4 కోట్ల నగదుతో పాటు పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం కూడా సోదాలు కొనసాగే సూచనలు ఉన్నాయి. ఐటీ దాడుల నేపథ్యంలో మల్లారెడ్డి ఇంటి వద్ద ఆయన అనుచరులు ఆందోళనకు దిగారు. దీంతో బయటకు వచ్చిన ఆయన.. అనుచరులను




వెళ్లిపోవాలని కోరగా కార్యకర్తలు ఆందోళన విరమించి వెళ్లిపోయారు. మరోవైపు దాడులతో మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డికి బుధవారం తెల్లవారుజామున ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో మల్లారెడ్డి ఐటీ అధికారులకు విషయాన్ని వెల్లడించారు. ఐటీ రైడ్స్ కొనసాగుతుండగానే కుమారుడిని సూరారంలోని నారాయణ హృదయాలయకు మంత్రి మల్లారెడ్డి తరలించారు. ఆసుపత్రి వద్దకు టీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. మంత్రి మల్లారెడ్డి ఆస్తులపై రెండో రోజు కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మసీ కాలేజీల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీ, ఆస్పత్రి ఇతర వ్యాపార సంస్థలపై సైతం తనిఖీలు నిర్వహిస్తున్నారు. 10 రోజుల ముందు నుంచే తనిఖీలకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. దాడుల విషయాన్ని ఐటీ శాఖ గోప్యంగా ఉంచింది. రాజకీయ కక్షతోనే బీజేపీ తనతో పాటు తన బంధువులపై ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని మంత్రి మల్లారెడ్డి ఆరోపించారు. అస్వస్థతకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కొడుకు మహేందర్ రెడ్డిని పరామర్శించేందుకు నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వెళ్లారు. ఐటీ అధికారులు ఆయనతో పాటు అక్కడకు వెళ్లారు. ఐటీ రైడ్స్ పేరుతో ఇన్ కం ట్యాక్స్ అధికారులు వేధించడం, సీఆర్పీఎఫ్ అధికారులు కొట్టడంతోనే తన కొడుకు ఆసుపత్రి పాలయ్యాడని మల్లారెడ్డి ఆరోపించారు. కాలేజీలు పెట్టి సేవ చేస్తున్నామే తప్ప ఎలాంటి దొంగ వ్యాపారాలు, క్యాసినోలు నడపట్లేదని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా ఐటీ దాడులు చేస్తున్నారన్న మల్లారెడ్డి.. 200 మంది అధికారులను పంపి భయపెడతారా అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే మల్లారెడ్డి పెద్ద కొడుకు మహేందర్ రెడ్డికి ఛాతీ నొప్పి రావడంతో ఆయనను నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అక్కడే చికిత్స కొనసాగిస్తున్నారు. ఐటీ అధికారులు నా కొడుకును కొట్టినట్టున్నారు. నా పెద్ద కొడుకు మహేందర్ రెడ్డి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఆస్పత్రిలో నా కొడుకును చూడనివ్వడం లేదు. మహేందర్ రెడ్డిని ఐటీ అధికారులు రాత్రంతా ఇబ్బంది పెట్టినట్టు ఉన్నారు. మేము ఎవరిని దగా మోసం చేయడం లేదు. మేం ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నాం. స్మగ్లింగో, క్యాసినోనో ఆడటం లేదు. బీజేపీ దుర్మార్గ పాలన చేస్తోందని అంటూ మంత్రి మల్లారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.

## అటవీ అధికారిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..!

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈలోపు పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులు, ఆదివాసీల జోలికి వెళ్లకుండా అధికారులకు అదేశాలు ఇవ్వాలన్నారు. విధులు నిర్వహిస్తున్న అధికారులకు భద్రత కల్పించాలన్నారు. అటవీశాఖ అధికారుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వెంటనే పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## స్వగ్రామంలో ఫారెస్ట్ అధికారి అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వాధి కారులపై దాడులను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేశారు. శ్రీనివాసరావుపై దాడికి పాల్పడి హత్యచేసిన వారిని తప్పక శిక్షిస్తామని చెప్పారు. ప్రభుత్వం ఈ ఘటను చాలా సీరియస్‌గా తీసుకుంద న్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం, ఇతర బెనిఫిట్స్ కల్పిస్తూ జీవో విడుదల చేసిందన్నారు. ఇక్కడి గిరిజనులతో సమస్య లేదని, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన గుత్తికోయలు అడవులను విచక్షణా రహితంగా నరికివేస్తున్నారని చెప్పారు. అడవులను నరికినట్లు తమ అధికారులను కూడా నర్కుతం, దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు అంత్యక్రియలను ఖమ్మం జిల్లా ఈర్లపుడిలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వంచారు. మంత్రులు పువ్వాడ అజయ్, ఇంద్రకరణ్ రెడ్డి.. శ్రీనివాసరావు పాడెపట్టి ముందు నడిచారు. మంత్రుల వెంట రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే రెగా కాంతారావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం ఓఎస్డి ప్రియాంక వర్ఘీస్, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ దొబ్రియల్ తదితరులు ఉన్నారు. ప్లాంటేషన్‌లో పశువులను మేపొద్దన్నదని గొత్తికోయలు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌పై వేట కొడవలితో దాడి చేయగా, తీవ్రంగా గాయపడిన ఆయన ఖమ్మం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ చనిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు శివారులోని ఎర్రబోడులో ఈ ఘటన జరిగింది. అప్పటికే స్పృహ కోల్పోయిన రేంజర్‌ను కారులో చంద్రుగొండ పీహెచ్‌సీకి తరలించారు. బీపీ డౌనై, పల్స్ పడిపోయినట్టు గుర్తించిన డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రేంజర్ చనిపోయారు. శ్రీనివాసరావుకు భార్య భాగ్యలక్ష్మి, కొడుకు, కూతురు ఉన్నారు. దాడి విషయం తెలియగానే వారు ఖమ్మంలోని కిమ్స్ ఆస్పత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. రేంజర్ శ్రీనివాసరావు సొంతూరు ఈర్లపూడిలో ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో బుధవారం నిర్వహించారు. కాగా, దాడి చేసిన ఇద్దరు గొత్తికోయలు తండ్రీకొడుకులని తెలిసింది. రాత్రి భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## దివ్యాంగులు సొంత కాళ్లపై నిలబడాలి

### దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన సత్యవతి

**మహబూబాబాద్,నవంబర్23:** దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా వారి సొంత కాళ్లపై నిలబడాలని కోరుకుంటారని, వారికి కాస్త చేయూతనిస్తే ఎన్నో విజయాలు సాధిస్తారని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. వచ్చే నెల 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమానికి



తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని చెప్పారు. దివ్యాంగులను క్రీడల్లో సైతం ప్రోత్సాహిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఏటా రూ. 18 వందల కోట్లు ఖర్చు చేస్తూ ,రాష్ట్రంలో సుమారు 5 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు.

## మరింత సజావుగా సుప్రీం కార్యకలాపాలు

(మొదటి పేజీ తరువాయి)

భారత సుప్రీం కోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా ధనంజయ యశ్వంత్ చంద్రచూడ్ గత వారంలో ప్రమాణస్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ముందు లిస్టింగ్ కేసుల అంశానికి తొలి ప్రాధాన్యం ఇచ్చే విషయంపై తాను దృష్టి సారించనున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో అవసరమైతే లిస్టింగ్ షెడ్యూల్ కంటే ముందుగానే కేసులను విచారణ ముందుకు తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశానికి సేవ చేయడమే తన ప్రాధాన్యత అని, అది సాంకేతికత లేదా రిజిస్ట్రీ సంస్కరణలు లేదా న్యాయపరమైన సంస్కరణలు ఏవైనా కావొచ్చు. భారతదేశ పౌరులందరికీ రక్షణగా ఉంటామని చెప్పారు. కాగా, సీజేఐగా 2024 నవంబర్ 10వ తేదీ వరకూ ఆయన పదవిలో ఉంటారు.

### కొత్త పార్లమెంట్ భవనానికి

## తుది మెరుగులు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు అక్కడే నిర్వహించాలా లేక ప్రస్తుత భవనంలో నిర్వహించాలా అనేది లోక్‌సభ స్పీకర్ నిర్ణయిస్తారని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 7న ప్రారంభమై డిసెంబర్ 29న ముగుస్తాయి. అయితే నవంబర్‌లోగా ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఈ సందర్భంగా మంత్రి కిషోర్ పార్లమెంటు సమావేశాలపై స్పందించారు. ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని, వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలను కొత్త భవనంలో నిర్వహించాలా లేక పాత భవనంలో నిర్వహించాలా అనేది స్పీకర్ నిర్ణయిస్తారని కిషోర్ వెల్లడించారు. 2020 డిసెంబర్‌లో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త పార్లమెంట్ భవనానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ భవనాన్ని నిర్మిస్తోంది. కొత్త భవనంలో భారతదేశం ప్రజాస్వామ్య వారసత్వాన్ని ప్రదర్శించడానికి ఒక గొప్ప రాజ్యాంగ మందిరం, పార్లమెంటు సభ్యుల కోసం లాంజ్, ఒక లైబ్రరీ, బహుళ కమిటీ గదులు, భోజన ప్రాంతాలు, విస్తారమైన పార్కింగ్ స్థలం కూడా ఈ భవనంలో ఉండనున్నట్టు తెలుస్తోంది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద, ప్రభుత్వం కొత్త ప్రధానమంత్రి కార్యాలయం, క్యాబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్‌లను కలిగి ఉండే ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌ను కూడా నిర్మిస్తోంది.

## 20 ఏళ్లలో గుజరాత్ ఎంతో మార్పు కనిపిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్న మోడీ...20 ఏళ్లలో గుజరాత్ ఎంతో మార్పు చెందిందని అన్నారు. ఇప్పటి జనరేషన్‌కు గతంలో గుజరాత్ ఎన్ని కష్టాలు పడ్డది తెలియదన్నారు. ఎన్నో ఏళ్లు.. ఎంతో హార్డ్ వర్క్ చేస్తే.. గుజరాత్ అభివృద్ధి చెందిందని చెప్పారు. అంతకుముందు ప్రధాని మోడీ ద్వారకలో పర్యటించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ద్వారక బీజేపీ అభ్యర్థి పబుబా మానెక్ లతో కలిసి ద్వారక శ్రీకృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే గుజరాత్ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా మూడు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. పీఎం ఆవాస్ యోజన కింద గుజరాత్ రాష్ట్రంలో 15లక్షల ఇళ్లు నిర్మించామని చెప్పారు. గుజరాత్ బొటాడ్‌లో ప్రచారంలో పాల్గొన్న నడ్డా... పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద గుజరాత్‌లో 66లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు.

### పాలనా సంస్కరణలతో

## మెరుగైన పాలన

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని మంత్రి అన్నారు. ప్రజాపాలనా సముదాయాలు ప్రజల ఉన్నతికి తార్కాణం అని ఆయన పేర్కొన్నారు. పాలన సంస్కరణలతో ప్రజలకు ప్రభుత్వం పారదర్శకంగా సేవలందిస్తోందని చెప్పారు. యాసంగిలో వీలైనంత వరకు వరి తక్కువగా సాగు చేస్తే మంచిదని రైతులకు చెప్పారు. డిసెంబర్ 4న పాలమూరులో సీఎం కేసీఆర్ పర్యటన కారణంగా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. దేశంలో తెలంగాణ వేరుశనగకు ఉన్న డిమాండ్ మరెక్కడా లేదని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వేరుశనగ విస్తీర్ణం పెరగాలని అన్నారు. దేశ, విదేశీ అవసరాలకు అనుగుణంగా.. పాలమూరులా వేరుశనగ విత్తనోత్పత్తి చేయాలని ఆయన చెప్పారు. పాలమూరు పంటను కొనలేని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. క్రిష్ణా నది జలాల వాటా విషయంలో రెండు రాష్ట్రాల మధ్య కేంద్రం చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల్లో తేల్చాల్సిన సమస్యను.. 8 ఏళ్లుగా తాత్సారం చేస్తోందని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్లు పూర్తయినా.. వాటా తేల్చకపోవటం వల్ల నీళ్లు నింపలేకపోతున్నాని చెప్పారు. నీటి పంపిణీ చేయక రాష్ట్రాల మధ్య తగువు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని కేంద్రం చూస్తుందని ఆయన మండిపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించకుండా.. కావాలనే ఈడీ దాడులు చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కవిత సహా.. టీఆర్ఎస్ మంత్రులు తలసాని, కమలాకర్, మల్లారెడ్డిలపై దాడులు చేస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. దాడులకు తాము భయపడేది లేదని చెప్పారు. ఈడీ దాడుల గురించి ప్రజలు ఆలోచించాలన్నారు. మీ అరాచకాలు ఇకముందు సాగవు అని చెప్పారు. దాడులకు ప్రతీకారం ఉంటుందని.. ప్రతిదాడులు చేస్తామని చెప్పారు. దేశాన్ని దోపిడీ చేసిన వాళ్లను వదిలేసి.. రాజకీయ కక్ష్యతో తెలంగాణ మంత్రులపై దాడులు చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

## ఫకీర్ల జీవనోపాధికి ప్రభుత్వం

# ఆర్థిక తోడ్పాటు అందించాలి

### శాసనమండలిలో ఫకీర్ల సమస్య లేవనెత్తుతానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ

**జగిత్యాల నవంబర్ 23 ( ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ఫకిర్ల జీవనోపాదికి ఆర్థిక తోడ్పాటును అందించాలని మాజీ మంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. శాసన మండలిలో తమ సమస్యలు లేవనెత్తి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఫకీర్ సంఘం నాయకులు



బుధవారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. తమ జీవనోపాధికి మోపెడ్లు అందజేయాలని, రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు ఫకిర్లకు వర్తింపజేసెలా కృషి చేయాలనీ జీవన్ రెడ్డికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... శాసన మండలిలో ఫకిర్ల సమస్యను లేవనెత్తుతానని హామీ నిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాపరంగా, సామాజికంగా వెనకబడిన సామాజిక వర్గం ఫకిర్లని, వీరికి ఆర్థిక తోడ్పాటు అందించాలనీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఫకీర్ బీసీఈ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలీం, నాయకులు మసూద్ అలీ, ఫక్రొద్దిన్, హమీద్, యాకూబ్, ఖాశీం, ఫరీద్, జైనుద్దిన్, లతీఫ్, బాబుమియాలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ

## కార్యక్రమాలు దేశానికే ఆదర్శం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సారంగాపూర్ నవంబర్ 23 (ప్రజామంటలు)** మండలానికి చెందిన 16మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 16 లక్షల రూపాయల విలువగల మండల కేంద్రంలోనీ రైతు వేదిక వద్ద అందజేసి, 19 మంది





లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 7లక్షల 81 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జమున శ్రీనివాస్, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్, నరసింహ రెడ్డి,వైస్ ఎంపీపీ సురేందర్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కోల శ్రీనివాస్, ఎంపీటీసీ ల ఫోరం సుధాకర్ రావు, యూత్ అధ్యక్షుడు మధన్, సోషల్ మీడియా కన్వీనర్, వంశీ, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, అధికారులు, నాయకులు, మహిళలు, తదితరులు పాలొన్నారు.



జగిత్యాల పట్టణ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల టీఆరెఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డు లో హాజరు పట్టికలో సంతకం చేస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.



తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ జెడ్పీ క్యాంప్ కార్యాలయం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి పోస్ట్ కార్డ్ రాసిన జగిత్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాదికారి విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు

# ఎన్ఎస్‌వి కో ఎడ్యుకేషన్‌లో ఘనంగా సంకల్ప 2కె22 వేడుక

**నవంబర్ 23 (ప్రజామంటలు):** ఎన్ఎస్‌వి డిగ్రీ అండ్ పిజి కళాశాల కో ఎడ్యుకేషన్ సీనియర్ సైన్స్ విద్యార్థులు జూనియర్ సైన్స్ విద్యార్థులకు సంకల్ప 2కె22 పేరుతో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలను స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ సరసిజ పాల్గొని సైన్స్ విద్యార్థులకు భవిష్యత్తులో అమోఘమైన ఉద్యోగాలు ఉన్నాయని కోవిడ్ టైంలో ప్రపంచమంతా అల్లకల్లోలంలో





ఉన్నప్పుడు మన హైదరాబాద్ ప్రాంతం నుండి భారత్ బయోటెక్ వారు అందించిన కోవిడ్ మెడిసిన్ తో అందరు ఊపిరి పీల్చుకోగలిగారు. అలాంటి అద్భుతమైన యువత మన భారత దేశంలో ఉండటం వలన ఈరోజు ప్రపంచ స్థాయి దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తూ అగ్ర రాజ్యాలు అన్ని మన దేశ సంస్కృతిని సాంప్రదాయాలను పాటిస్తూ వారి అభివృద్ధికి మన దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయి అంతేకాకుండా హైదరాబాద్ లాంటి ప్రదేశం అన్ని దేశాలకు ఆదిత్యమిస్తూ సాఫ్ట్వేర్ రంగంలో ముందుకు వెళుతుందంటే అందుకు ఉన్న సాఫ్ట్వేర్ ఇంజనీర్లే కారణమని అలాంటి సాఫ్ట్వేర్ ఇంజనీర్లు కావాలంటే మ్యాథమెటిక్స్ స్టాటస్టిక్స్ సైన్స్ ఒక భాగంగా చదివిన డిగ్రీ విద్యార్థులు రాణిస్తున్నారని మీరందరూ కూడా అలాంటి సాఫ్ట్వేర్ ఉద్యోగాలతో పాటు భవిష్యత్తులో రీసెర్చ్ రంగం వైపు వస్తూ దేశ అభివృద్ధిలో మీ వంతు పాత్ర పాటించాలని ఇప్పుడున్న యువత తన తల్లిదండ్రుల ను గౌరవిస్తూ విద్యార్థులు ఎప్పుడు నూతన ఆలోచన విద్యా విధానానికి అనుగుణంగా తన భవిష్యత్తును మార్చుకొని ఉద్యోగాలు సాధించాలని ముఖ్యంగా మహిళలకు మన సంస్కృతిని కాపాడే బాధ్యత ఉందని వారందరూ కూడా రాబోయే తరాలకు మార్గదర్శకులుగా నిలవాలని అలాగే ఈ విద్యా సంవత్సరం ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్ఎస్‌వి విద్యార్థులు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక కావడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలియజేస్తూ భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని కోరారు ఈ సందర్భంగా చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ.... జగిత్యాల లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులు కార్పొరేట్ స్థాయి ఉద్యోగాలు సాధించడానికి నిదర్శనమే నిన్న ఎనిమిది మంది విద్యార్థులు రెడ్డీస్ కంపెనీకి సెలెక్ట్ కావడం అని మాట్లాడుతూ... సైన్స్ పట్ల విద్యార్థులకు ఉన్న ఆసక్తిని మరింత మెరుగుపరిచేలా డిగ్రీ విద్యార్థులకు ఉన్నతమైన ఉద్యోగాలు వస్తున్నాయని ప్రతి దినచర్యలో ప్రతిరోజు సైన్స్ లేకుండా ఏది లేదని సైన్స్ అనేది కేవలం ఇన్నోవేషన్ కి కాకుండా మన దినచర్యలో కూడా భాగంగా దాన్ని అనుసరిస్తూ సైన్స్ ను మనం ఒక ప్రయోగాత్మక సబ్జెక్టులా కాకుండా నిత్యజీవితంలో ఒక సబ్జెక్టుగా ఉపయోగించుకుంటే రాబోయే రోజుల్లో మంచి సైంటిస్టు లు తయారవుతారని ఎన్ఎస్వి విద్యా సంస్థలు కేవలం నాణ్యమైన విద్యకే కాకుండా క్రీడారంగంలో కూడా ముందుంటూ అన్ని డిగ్రీ కళాశాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఎన్ఎస్‌వి విద్యాసంస్థల విద్యార్థులను క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోపు మునీందర్ రెడ్డి మాట్లాడుతూ.... సంకల్ప 2కె22 ద్వారా స్వాగతోత్సవ వేడుకలకు స్వాగతం పలికిన బిఎస్‌సి సీనియర్ మరియు జూనియర్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారు కేవలం చదువులోనే కాదు సాంస్కృతిక రంగంలో కూడా అందరు ఉట్టిపడేలా అమ్మ కాన్సెప్ట్ తో చేసిన సాంస్కృతిక నాటిక మరియు శివ పార్వతుల వేషధారణలో విద్యార్థులు చేసిన శివతాండవం అందరిలో నూతన ఉత్సాహాన్ని నింపి ఈ వేడుకకు ఒక నూతనత్వాన్ని తీసుకొస్తూ విద్యార్థులు వివిధ జానపదాల ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గోపు మునీందర్ రెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపల్ చిటికెల శ్రీనివాస్ రెడ్డి, ఏవో శంకరయ్య, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటితరం కవులకు కళాకారులకు

# గంగరాజు సుశీలాదేవి మార్గదర్శి

**జనగామ నవంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లాకు చెందిన తొలితరం కవయిత్రి గంగరాజు సుశీలా దేవి నేటితరం కవులకు కళాకారులకు మార్గదర్శిగా నిలిచారని ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, కార్టూనిస్టు నెల్లుట్ల రమాదేవి అన్నారు. జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో బుధవారం జరిగిన దివంగత కవయిత్రి గంగరాజు సుశీలాదేవి రెండవ వర్ధంతి సభ పద్య రచయిత గంగరాజు శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించగా ఆమె ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. గంగరాజు సుశీలాదేవి రేడియో అక్కయ్యగా ఉమ్మడి రాష్ట్రంలో సుపరిచితురాలని అన్నారు. ఈ మాసపు పాట,పాట నేర్చుకుందాం కార్యక్రమం ద్వారా ఆకాశవాణి ప్రేక్షకులకు మరింత చేరువయారన్నారు. రత్నప్రభ కలం పేరుతొ ఎన్నో కథలు రాశారన్నారు. ద్విపదలో జీవిత చరిత్ర ను రాసిన సుశీలా చైతన్యవంతమైన భావాలు, అర్థవంతమైన ఆకాంక్షను తన రచనల్లో వ్యక్తపరిచారని అన్నారు. చిట్టిముత్యాలు రచనకు 'బాల సాహిత్య పురస్కారం' వచ్చిందని అన్నారు. ఉగాది, దీపావళి లాంటి అనేక పండుగలు, ఉత్సవాలు వైభవాన్ని విశిష్టతను అలవోకగా పద్యరూపాల్లో సుశీలా దేవి రాశారని అన్నారు. వ్యవసాయ సేద్యం చేస్తూ సాహిత్య క్షేత్రంలో విహరించి వికసించిన సాహిత్య కళాఝరి సుశీలా సేవలు చిరస్మరణీయమని అన్నారు.నేటి తరం సృజనకారులు సుశీలాదేవిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగిపోవాలని రమాదేవి కోరారు. తొలుత సుశీలా దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అలాగే తొలితరం కవయిత్రి గంగరాజు సుశీలా దేవి అంటూ వర్ధమాన రచయిత పానుగంటి హరి హరికృష్ణ రాసిన వ్యాసం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథారచయిత్రి రంగరాజు పద్మజ, గంగరాజు సవితాదేవి,కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ,జనగామ జిల్లా కేంద్ర





గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు,జరసం అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, చంద్రశేఖర్, జంగ వీరయ్య, జంగ వీరయ్య, చిలుమోజు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నూతన ఓటరు నమోదు

**నర్మెట్ట నవంబర్ 23 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దారావత్ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో నూతన ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి మరియు నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.... ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ఆయుధమని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 17 సంవత్సరాల ఆరు నెలలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు తప్పకుండా చేసుకోవాలని అన్నారు. రాబోయే తర ఓటర్లు నరేంద్ర మోడీ మద్దతునిచ్చి భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడంలో తమ వంతుగా పాలుపంచుకోవాల్సిందిగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, జిల్లా కార్యదర్శి సోక్కం అనిల్ కుమార్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోట వినోద్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు ధరావత్ విజయ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ నరేష్, తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నర్మెట్ట మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్ యాదవ్, కార్యదర్శి ధరావత్ వినోద్, కిసాన్ మోర్చ



అధ్యక్షులు జంగిటీ నాగేష్, అశోక్, సీనియర్ నాయకులు శంకరయ్య, బండి వెంకన్న యువ మోర్చ ఉపాధ్యక్షులు, రాజబోయిన శ్రీను, ప్రధాన కార్యదర్శి రంజిత్, స్పోర్ట్స్ కన్వీనర్ సంపత్, బూత్ అధ్యక్షులు పాతూరి రెడ్డి, అంకోజ్ ఆంజనేయులు, ధారవత్ దేవేందర్, రాజు, నాయకులు ముఖేష్, సాయి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణానికి చెందిన ముగ్గురు ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన 3 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ సుధాకర్ రావు, కౌన్సిలర్ లు, మల్లీకార్జున్, కప్పల శ్రీకాంత్, అల్లే గంగ సాగర్, నాయకులు భోగ ప్రవీణ్, రామ్మోహన్ రావు, కూతురు శేఖర్, యం.ఏ. ఆరిఫ్, శ్రీరామ్ భిక్షపతి, విఘ్నేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతు సంఘం

## రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ నవంబర్ 23 (ప్రజామంటలు):** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 2వ మహాసభలు నవంబర్ 27,28,29 తేదీల్లో నల్గొండ జిల్లా కేంద్రంలో జరగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని



తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకు కనక రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రామవత్ మీట్యా నాయక్, సీనియర్ నాయకులు గురజాల లక్ష్మి నర్సింహా రెడ్డి, నర్సిరెడ్డి, రామచౌక్కా%శీ%, కోయల్ కార్ గడ్డం శివ, కోయల్ కార్ గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న

## చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**కొడిమ్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎల్ఓసి కొడిమ్యాల మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన మౌనిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యానికి డబ్బులు



లేకపోవడంతో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే రవి శంకర్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. అండగా నేను మీకు ఉన్నానంటూ బాసటగా నిలిచారు. వాళ్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారికి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా రూ. 1 లక్ష ఎల్వోసీ ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్‌సిఓ పై దాడిని ఖండన చర్యలకు డిమాండ్

**జనగామ నవంబర్ 23 (ప్రజామంటలు):** మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్‌సిఓ వెంకటరెడ్డిపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి దాడిని, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా





ఖండిస్తున్నామని, సంబంధిత ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని టి ఎస్ యు.టి.ఎఫ్. జనగామ జిల్లా కార్యదర్శి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దాడి నిరసిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో జ్యోతిభా పూలే ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అధికారులపై దాడి చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఈ మధ్యకాలంలో పరిపాటి అయ్యిందని, ఇలాంటి సంఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల ప్రధాన కార్యదర్శి గుడుగుల శ్రీనివాస్, పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు లలిత ఉపాధ్యాయులు అరుణ, సరిత, దేవయ్య, చంద్రమౌళి, రాజు, సాంబయ్య, రవి, శశీధర్, ఉపేందర్, ఎల్లసామి, లింగమూర్తి, చంద్రశేఖర్ యాకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.
**పెంబర్తి:** జనగామ మండలం పెంబర్తి లో ఉన్న ఎం.జి.పి పాఠశాల సిబ్బంది జనగామ జిల్లా కార్యదర్శి కటకం సుధీర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరిత, ఉపాధ్యాయులు రజిత, స్వప్న, మమత తబాసమ్, ఇందిర, అనూష, సంధ్య, కళ్యాణి, జ్యోతి పాల్గొన్నారు.

## వ్యవసాయ, ఉద్యానశాఖ

## ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు

**గొల్లపల్లి నవంబర్ 23 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో వ్యవసాయ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు పైన విస్తీరణ అధికారులు అలేఖ్య అన్వేష్ రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కోతుల బెడద ఉండదని



ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తు ఉన్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ మధుకర్, ఉపసర్పంచ్ అంజయ్య, జిల్లా రైతు బంధు మెంబర్ అశోక్ రావు, గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ రాజిరెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన గుజరాత్ నమూనా!

గుజరాత్ నమూనా అంటూ.. బాగా ప్రచారం చేసిన నరేంద్ర మోడీ..దేశంలో అధికారంలోకి రాగలిగారు. ప్రధాని కాగలిగారు. వరుసగా రెండోసారి ప్రధాని అయ్యారు. ఇప్పుడు మూడోసారీ అదే ప్రయత్నంలో ఉన్నారు.అయితే గుజరాత్ నమూనా అంటే ఏమిటో ఇప్పుడు దేశప్రజలు రుచి చూస్తున్నారు. ప్రైవేటీకరణ, పరిశ్రమల మూసివేత, జిఎస్టీ వాతలు, నోట్లరద్దు, ఉద్యోగాల నియామకాల నిలిపివేత వంటి అనేకానేక చర్యలతో దేశ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. అంతేనా అంటే భారతీయ జనతాపార్టీలో ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు.ఇప్పుడు పార్టీలో ఎదిరించే వారు కానీ...నిలదీసే వారు కానీ..ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేవారు కూడా లేకుండా పోయారు. ఇకపోతే బిజెపిలో సీనియర్లు అంతా ఇంటికే పరిమితం అయ్యారు. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వారిని ఇంటికే పరిమితం చేశారు. అలాగే ఉన్న కొందరు సీనియర్లను పొగబెట్టి బయటకు పంపారు. కాశ్మీర్‌లో 370 రద్దు, సుప్రీంలో అయోధ్య అంశంలో విజయం, కాశీ కారిడార్‌లను చూపుతూ అదే పెద్ద విజయంగా..దేశ ప్రజలకు అన్నం పెట్టేదిగా చూపుతూ సోషల్ మీడియాలో రోజూ ప్రచారాలు చేసుకుంటున్నారు. మోడీని దైవాంశ సంభూతుడిగా కీర్తిస్తున్నారు. దేశంలో నేటికీ కరెంట్, మంచినీటి కొరత, సాగునీటి తిప్పలు, ధాన్యంసేకరణ, సాగు సమస్యలు అలాగే ఉన్నాయి. ఈక్రమంలో ఇంకా ప్రజలను ప్రచారంలో ముంచెత్తి పబ్బం గడుపుకునే ప్రయత్నాలే సాగుతు న్నాయి. మోడీ పాలనలో గుజరాతీలైన ఆదానీ, అంబానీలు కోట్లకు పడగలెత్తారు. నిజానికి దేశంలో జరుగు తున్న అభివృద్ధిని, వివిధ రాష్ట్రాల్లో జరగుతున్న అభివృద్ధిని లెక్కల్లోకి తీసుకుంటే అన్నింటా ఉత్తమంగా తెలంగాణ నిలుస్తుంది. ఎందుకంటే కెసిఆర్ కుటుంబ పాలన, విపక్షాలు చేస్తున్న అవినీతి ఆరోపణలు పక్కన పెడితే అభివృద్ధి నమూనాలో తెలంగాణ ఎంతో ఘనత సాధించిందని చెప్పాలి. అభివృద్ధి అన్నది కళ్లకు కనిపిస్తోంది. కొన్ని అవకతవకలను, అక్రమాలను అరికట్టేలా కెసిఆర్ చర్యలు తీసుకుంటే మరింత పురోగతి సాధ్యం అవుతుంది. తెలంగాణలో కెసిఆర్‌పై ఎతంగా వ్యతిరేకత ఉన్నా అభివృద్ధి నమూనా కొంతయినా ప్రజలకు చేరుతోంది. 24గంటల కరెంట్, సాగునీటి లభ్యత, చెరువుల పూడికతీత, పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, కులవృత్తులకు ప్రోత్సాహం వంటివన్నీ కళ్లముందు సాక్షాత్కరిస్తున్నాయి. వైద్యరంగంలో అద్భుతాలు కళ్లకు కనిపిస్తున్నాయి. జిల్లాకో మెడికల్ కాలేజీ అన్నది సాహసోపేతమైన అభివృద్ధిగానే చూడాలి. ఇలాంటివి దేశం లో అమలు చేస్తే కొంతయినా అభివృద్ధి సాధ్యమని చెప్పవచ్చు. ఈ విషయంలో ప్రచారానికీ, వాస్తవాలకూ మధ్య తేడా కూడా ఉన్నదని కూడా చెప్పుకోవాలి. అయితే ఇవన్నీ కూడా లెక్కలోకి తీసుకున్నా తెలంగాణ నామూనా అన్నది గుజారాత్‌లో పోలిస్తే ఎన్నోరెట్లు ముందు న్నామని చెప్పవచ్చు.



గుజరాత్‌లో అంతా మంచి జరిగితే ఇప్పుడు అక్కడ బిజెపి నేతలు భయానికి గురి కావాల్సిన పనిలేదు. ఆప్ నుంచి ఎదురవు తున్న సవాళ్ళతో ఉక్కిరిబిక్కిరి కావాల్సిన పనిలేదు. గుజరాత్‌లో డిసెంబర్ మొదటి వారంలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సర్వశక్తులు ఒడ్డాల్సి పనిలేదు. విజయానికి ఢోకా ఏమీ లేదని, నేతలు ధీమాగా లేరని వారి ప్రచార సరళిని చూస్తే అర్థం చేసుకోవచ్చు.గుజరాత్‌లో 27సంవత్సరాల బిజెపి ప్రభుత్వం పట్ల పెచ్చరిల్లుతోన్న ప్రజావ్యతిరేకత ఎన్నికల్లో ప్రతిఫలించ కుండా తిమ్మినిబమ్మిని చేసే సకల విద్యలను మోడీద్వయం అనుసరిస్తోంది. అది ఎలా అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పడం అంత సులభం కాదు. గత ఎన్నికలకంటే ఈ సారి అత్యధిక సీట్లు సాధిస్తామని బిజెపి చెప్పుకుంటోంది. అయితే గుజరాత్ ఎన్నికల్లో ఈ సారి ఆమ్ ఆద్మీ పార్టీ దూసుకుని వచ్చింది. అందుకే ఆ పార్టీ నేతలను బెదరించి కొన్నిచోట్ల నామినేషన్లు ఉపసంహ రించుకునేలా చేశారు. ఆప్ బలం పుంజుకునే అవకా శాలున్నాయని ముందునుంచి సర్వేలు వెల్లడిస్తున్నాయి. బిజెపి పట్ల వ్యతిరేక ఓట్లు కాంగ్రెస్, ఆప్‌లు పంచుకుంటే విజయం తమదనే ధీమాలో బిజెపి ఉంది.గంలో బిజెపి సిఎంగా ఉన్న కేశుభాయి పటేల్ ఆ తరవాత గుజరాత్ పరివర్తన పార్టీని స్థాపించి బిజెపి వ్యతిరేక ఓట్లు చీల్చగలిగారు. దీంతో బిజెపి గెలిచింది. ఇది 2012లో జరిగింది. ఈ సారి ఆప్ అదే తరహాలో పనిచేస్తుందని బిజెపి ధీమా వ్యక్తం చేస్తోంది. 2017లో కాంగ్రెస్ గట్టి పోటీ నీయడంతో బిజెపి 182 సీట్లలో 99 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఈ సారి కాంగ్రెస్ బలహీనపడడంతో పాటు ముక్కోణపు పోటీ కూడా ఏర్పడంతో తాము 150 సీట్ల వరకూ గెలుచుకుంటామని బిజెపి ధీమాతో ఉంది. దీనికితోడు మోడీ, అమిత్‌షాల వ్యూహాలు ఉండనే ఉన్నా యని ధీమాగా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా తమ ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత ఉందని ఈ ఇద్దరికి కూడా బాగా తెలుసు. నిజానికి గుజరాత్ మోడల్ బాగా సక్సెస్ అయివుంటే ఇలా జరిగేది కాదు. ఓట్లు చీలిపోవడం వల్ల తాము విజయం సాధిస్తామని బిజెపి అంచనాకు వచ్చేది కాదు. లేని అభివృద్ధిని భూతద్దంలో పెట్టి చూపించి ప్రజలను మభ్యపెట్టి విజయం సాధించడానికి బిజెపి గుజరాత్‌లో చేసిన ప్రయత్నాలు ఇప్పటి వరకు విజయం సాధించాయి. దేశంలోనూ అదే తరహాలో ప్రయత్నాలు సాగిస్తు న్నారు. అయితే ఇది ఎల్లకాలం పనిచేయదదని కమలనాథులు గుర్తించడం లేదు. కాంగ్రెస్‌ను అణగదొక్కా మని, ఆప్‌ను కేసుల్లో ఇరికించామని, ఇక తమకు తిరుగులేదని భావిస్తున్నారు. ఇప్పుడు మోర్బీ సంఘటన తో పాటు మానవ అభివృద్ధి సూచికలు గుజరాత్ నమూనాలోని డొల్లతనాన్ని బహిర్గతం చేస్తున్నాయి. అందు కే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలు తమ రాష్ట్రంలో ఎన్నికల ప్రచార సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. యోగీ ఆదిత్యనాథ్‌తో పాటు బిజెపి ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, బిజెపి నేతలు కాలికి బలపం కట్టుకుని గుజరాత్ అంతటా ప్రచారం చేస్తున్నారు. మోదీ వేల కోట్ల ప్రాజెక్టులను ప్రకటించడం కోసం ఎన్నికల కమిషన్ ఆయనకు అనుకూలంగా గుజరాత్ ఎన్నికల తేదీలను నిర్ణయించింది. ఆమ్ ఆద్మీ పార్టీ దృష్టి మళ్లించడం కోసం ఇదే సమయంలో ఢిల్లీలో స్థానిక ఎన్నికలను నిర్వహిస్తున్నారు. చివరకు గుజరాత్ ఎన్నికల తర్వాతే పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలను నిర్ణయించారు.ఇవన్నీ కూడా అధికారంలో ఉండడం వల్ల నిర్ణయించుకోగలిగారు. అయితే ప్రజలు ఎప్పుడూ ఒకేలా ఉంటారని అనుకోవ డానికి లేదు. అంతేగానీ గుజరాత్ మోడల్ అంటూ ఇకముందు చెబితే ప్రజలు నిలదీసినా ఆశ్చర్య పోనక్క ర్లేదు. అందువల్ల దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి. ప్రజలు అనుకూలంగా ఉన్నప్పుడే మంచి పనులతో ఆకట్టుకోవాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి అధ్యయనం చేస్తూ ముందుకు సాగితేనే బిజెపిని ఆదరిస్తారు. లేకుంటే గంగలో కలిపేస్తారు.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## కుందేలు ధైర్యం...పిల్లల కథ

ఒక అడవిలో ఒక బుజ్జి కుందేలు ఉండేది. లేత లేత గడ్డిపోచల్ని, కమ్మని దుంపల్ని కడుపునిండా తిని తన పొదలో హాయిగా నిద్ర పోయేది. ఒక రోజు నిద్రపోతున్న కుందేలుకు పెద్ద శబ్దం వినిపించి మెలుకువ వచ్చింది. మెల్లగా పొదలోంచి తల బయటికి పెట్టి చూసింది. లంకిని శంకిని యంత్రము అక్కడ ఉన్న చెట్లను కూకటివేళ్లతో సహా పెకలించి వేస్తోంది. ఆ దెబ్బకు అడవుల్లోని చెట్లన్నీ నేలమట్టం అవుతున్నాయి. చెట్ల మీద ఉండే పక్షులు తమ నివాసాలు కోల్పోవడంతో గాల్లోకి ఎగిరి అరుస్తున్నాయి. గూటిలోని గుడ్లు నేల మీద పడి పగిలి పోతున్నాయి.



రెక్కలు రాని పక్షులు కిందపడిపోయి భయంగా అరుస్తూ ఉన్నాయి. తన తల్లి వచ్చి ఎప్పుడూ కాపాడుతుందో అని పిల్ల పక్షులు దిక్కులు చూస్తున్నాయి. పొదల్లో ఉన్న జంతువులు దూరంగా పారిపోతున్నాయి. కీటకాలు సహితం ఘీంకార నాదాలతో మరో చోటికి ఉరుకులు పరుగులు పెడుతున్నాయి.అడవంత అల్లకల్లోలం గా వుంది.

ఇదంతా చూస్తున్న కుందేలుకు మొదట ఏమీ అర్థం కాలేదు.అటు ఇటు చూడగా దానికి కొంత దూరంలో గుండు మీద కూర్చున్న ఒక వ్యక్తి కనిపించాడు. ఇదంతా అతని పనే అని గమనించింది. మెల్లగా అతని దగ్గరికి వెళ్లి " ఎవరు నీవు? మా అడవిని ఎందుకు ఇలా పాడు చేస్తున్నావు? అని అడిగింది.ఆ వ్యక్తి కుందేళ్లు వంక వింతగా చూస్తూ తనలో తాను నవ్వుకుంటూ "నా పేరు గంగారాం అని, ఈ అడవి అంతా నా సొంతం. ఈ స్థలాన్ని చదును చేసి ఇండ్లు కట్టి అమ్మాలి. అందుకే చెట్లు అన్నిటిని తొలగిస్తున్నాను" అన్నాడు.

ఆ మాటలకు నివ్వెరపోయిన కుందేలు కొద్దిగా ధైర్యంతో "ఎన్నో ఏండ్లుగా మేమంతా ఇక్కడ బతుకుతున్నాం. ఇది మా ప్రాంతం. నీవు ఇక్కడ నుండి వెళ్ళిపో " అని అంది. దాని మాటలు విన్న ఆ వ్యక్తి కోపంతో నాకు ఎవరైనా అడ్డు వస్తే ప్రాణాలు తీస్తాను" అంటూ తన జేబులోంచి తుపాకీ బయటికి తీశాడు. దీంతో కుందేళ్లు కాస్త వెనక తగ్గింది . అయినప్పటికీ మరోమారు "ఇది చాలా అన్యాయం. మేము ఎప్పుడూ మనుషులు జీవించే ప్రాంతాలకు ఎక్కువగా వెళ్ళం . ఒకవేళ వెళ్లినా ఎవరికీ అపకారం చేయం. మా బతుకులు మమ్ముల బతకనివ్వండి." అని పలికింది. కుందేలు మాటలు విన్న ఆ వ్యక్తి మరింత కోపంతో నిన్ను చంపుతాను చూడు అంటూ కుందేలు వైపు గురిపెట్టి కాల్చాడు. బుల్లెట్ దూసుకు వచ్చే సమయంలో కుందేలు ఠక్కున పక్కకు ఒరిగింది. ప్రాణాపాయం నుంచి బయటపడింది. హడలిపోయిన కుందేలు భయంతో " నేను నిన్ను ఊరికే వదలను. నీ సంగతి చూస్తాను " అంటూ దూరంగా వెళ్ళిపోయింది.

మరో చోటికి వెళ్ళిన పక్షులు, జంతువులన్ని బతుక సాగాయి. అయినప్పటికీ కుందేలు తన మనసులో గంగారం అనే వ్యక్తి గురించే ఆలోచించసాగింది. తన వారికి అపకారం తలపెట్టిన వ్యక్తి పై ప్రతీకారం తీర్చుకోవాలని, అతనిలో మార్పు తేవాలని అడవిలోని జంతువులకు ఆ వ్యక్తి గురించి చెప్పి మనకు ఈ బాధలు రావడానికి ఆ వ్యక్తే కారణమని , అది తన సొంత స్థలం కానప్పటికీ, అన్యాయంగా ఆక్రమించాడని తెలియజేస్తూ, అన్నిటికీ ఐక్యమత్యం గురించి హిత బోధ చేసింది. అడవిని శుభ్రం చేసి ఇల్లు కట్టుకుని ఉంటున్న వ్యక్తిని మనం ఎలా ఎదుర్కోవాలలో ధైర్య వచనాలు చెప్పింది .

కుందేలు మాటలతో అవన్ని ఒక రోజున దాడికి సిద్ధమయ్యాయి. లక్షలాది చీమలు బారులు కట్టి ఆ వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించాయి. ఇల్లంతా కలియతిరగుతూ అందులో ఉన్న వారిని నానా ఇబ్బందులు పెట్టసాగాయి. దోమలు కూడా గుంపులు గుంపులుగా ఆ ఇంటి పై దాడి చేశాయి. అందిన చోటల్లా కరిశాయి. తేనే టీగలు , కందిరీగలు ఆవేశంతో మూకుమ్మడిగా ఇంటి మీద పడ్డాయి. పెద్ద పెద్ద జంతువులు సమీపంలోకి వచ్చి శబ్దాలు చేయడం జరిగింది. ఈ విధంగా పక్షులు,జంతువులు, కీటకాలు ఎవరికి తోచిన విధంగా వాళ్లు దాడులు చేయడం జరిగింది. పరిస్థితి చూసినా ఆ వ్యక్తికి చెమటలు పోశాయి. శరీరమంతా వణకడం మొదలైంది . ఏమి చేయాలో దిక్కు తోచలేదు. దేవుడా నువ్వే దిక్కు అనుకున్నాడు మనసులో.

ఆ సమయంలో కుందేలు" చూశావుగా మేమంటే ఏమిటో... బయట పాములు, తేళ్లు కూడా నీ మీద దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. మర్యాదగా ఇక్కడి నుంచి వెళ్ళిపో. మాతో పెట్టుకుంటే అంతే సంగతులు. నీకు ఇదే ఆఖరి రోజు అవుతుంది" అంది ధైర్యంగా హెచ్చరిస్తూ.

దాంతో ఇబ్బందులు భరించలేని ఆ వ్యక్తి "బతికి ఉంటే బలుసాకు తిని బతుక వచ్చు. కానీ ఈ ప్రాంతంలో ఉండడం అసాధ్యం. పశుపక్ష్యాదులతో పెట్టుకుంటే ఇంతే సంగతులు " అనుకుంటూ కుటుంబ సభ్యులతో ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్ళిపోయాడు. తాము విజయం సాధించినందుకు కుందేలుతో పాటు మిగతా జీవరాసులు అన్ని ఆనంద పడ్డాయి. కుందేలును మెచ్చుకున్నాయి. తర్వాత ఏ ఇబ్బందులు లేకుండా హాయిగా జీవించసాగాయి.

– కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

# కొనుగోళ్లు చేపట్టాలని అన్నదాతల నిరసనలు

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ఆకాశం మేఘావృతమై జల్లులు పడుతుండటంతో అన్నదాతలు కలవరపాటుకు గురవుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన



వాయుగుండం దక్షిణాంధ్ర, తమిళనాడు, పుదుచ్చేరి మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమలో బుధవారం కొన్నిచోట్ల, ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండి తెలిపింది. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరిపంట కోతకు వచ్చిన దశలో వర్షం పడితే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎండబెడుతున్న ధాన్యం తడిసి ముద్దవుతుందన్న భయం వెన్నాడుతోంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరుతున్నారు. ఇకపోతే కోనసీమ జిల్లాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడింది. అమలాపురం, అంబాజీపేట, అయినవిల్లి, అల్లవరం మండలాల్లో భారీ వర్షం కురిసింది. కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల తేలికపాటి జల్లులు పడ్డాయి. కాకినాడ జిల్లా ఉప్పాడలో సముద్రం అల్లకల్లోలంగా ఉంది. సముద్రంలో చేపల వేటను అధికారులు నిషేధించారు. ఇప్పటికే వేటకు వెళ్లినవారు తిరిగి వచ్చేయాలని సమాచారం ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. వర్షం కారణంగా ఈనెల 25న మదనపల్లిలో సిఎం పర్యటన వాయిదా పడిందని రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాష తెలిపారు. తిరుమలలో ఆకాశం మేఘావృతమై జల్లులు పడ్డాయి. దట్టమైన పొగమంచు వ్యాపించింది. ఇదిలావుంటే కృష్ణాజిల్లాలో ధాన్యం రైతులు రోడ్డెక్కారు. కొనుగోలు సమయంలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ధాన్యం ట్రాక్టర్లతో సహా రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. శాంపిల్స్ పరిశీలనలో ఆర్‌బికె సిబ్బంది ఒకరకంగా, మిల్లర్లు ఒకరకంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే తరుణంలో శాంపిల్స్ పరిశీలించి 25 శాతం తేమ ఉన్నట్లు నిర్ధారించి మిల్లర్ల వద్దకు పంపారని, మిల్లర్లు దానిని 27 శాతంగా నిర్ధారిస్తున్నారని తెలిపారు. తమ ధాన్యానికి ప్రభుత్వం కేటాయించిన ధరను అందించాలని, ఆర్‌బికెలు శాంపిల్స్‌లో నిర్ధారించిన శాతాన్నే మిల్లర్లూ నిర్ధారించాలని కోరారు. కొన్నిచోట్ల రైతులు రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు పెట్టి రాస్తారోకో చేయడంతో గుడివాడ – మచిలీపట్నం రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. వర్షాలు పడుతాయన్న భయం ఉందని త్వరగా కొనుగోళ్లు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# "మాసానాం మార్గ "శీర్షోహం"

**బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్**
**మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః**


"వేదాలలో సామవేదాన్ని, ఛందస్సుల్లో గాయత్రీ ఛందస్సును, మాసాలలో మార్గశిర మాసాన్ని, రుతువులలో వసంత రుతువును" అంటూ సాక్షాత్తూ శ్రీ కృష్ణ పరమాత్ముడు భగవద్గీతలోని విభూతియోగంలో చెప్పిన శ్లోకమిది. కార్తికేయుడు, కాలభైరవుడు, దత్తాత్రేయుడు, వంటివారితో పాటు స్వయం భగవానుముఖతః ప్రకటితమైన శ్రీమద్భగవద్గీత అవతరించిన మాసం. విభూతి యోగంలోనే "నక్షత్రాణ మహం శశీ" అన్నారు. చంద్రుడు తారా



నాథుడు. "మాసాలలో మార్గశీర్షం– నక్షత్రాలలో చంద్రుడు"– మృగ శిరా నక్షత్రయుక్త పౌర్ణమాసి మార్గశీర్షం – ఈ మాసమునకు అధినాథుడు చంద్రుడు. మృగశిరా నక్షత్రమునకు కూడ చంద్రుడే అధినాథుడు. ఇంకే నక్షత్రానికి చంద్రుడు ఆధినాధుడు కాదు. నక్షత్రములు మృగశిరాదిగ నెలలు, మార్గ శీర్షమాదిగా లెక్కించెడివారు. అందువలన మార్గశిర మాసమునకు భగవానుడు ప్రాధాన్యత కలిగించారు.

విషవత్తు అంటే రాత్రి దివసముల సమాన కాలము. మృగశిరా నక్షత్రముతో మనపూర్వ రుషులు విషువత్తు నిర్ణయం గావించారు. మృగశిరా విషువత్తుతో మొదలయ్యే కాలం మార్గశీర్షం. మార్గశిర మాసానికి ఇంకొక ప్రాముఖ్యం ఉంది. పరమ పవిత్రమైన గోదాదేవి వ్రతం ఆరంభించి ఉపనిషత్తుల్యములైన పాశురములను అనుగ్రహిం చినది. "మార్గళంగల్ మదినిఱైన్ద నన్నాళాల్ మార్గశిరము వచ్చినది. పూర్ణ చంద్రునితో కూడిన శుక్లపక్షము – వైష్ణవమాసము – మార్గశీర్షము అనగా భగవంతుని పొందుదారి– "నారాయణనే నమక్కే" అని శరణాగతి. భాగవతం దశమ స్కంధంలోనే భగవంతుని వెదకెడి ద్రోవలో హేమంతంలో ప్రథమ మాసంలో నందవ్రజ కుమారికలు భగవత్ ప్రసాదం "హవిష్యం భుంజాన:" కాత్యాయనీ వ్రతం చేయుటకు పూనుకొన్నారని ప్రమాణం ఉన్నది.


మార్గశిరం తొమ్మిదవ మాసం. మృగశిరా నక్షత్రంతో కూడిన పౌర్ణమి గల మాసం మార్గశిరం. మార్గశీర్షం పరమ పవిత్రం. నక్షత్ర మండలంలో మూడు నక్షత్రాలు శీర్షాకృతిని పోలి ఉన్నందున "మృగశీర్ష" అని పేరువచ్చింది. రాశి అధి పతి గురుడు, సూర్యచంద్రుల సమాగమమును సంతరించుకున్న ఈ మాసం విష్ణు ఆరాధనతో మోక్షదాయిని అయింది. ఒకప్పుడు మార్గశిరంలోనే సంవత్సరారంభం ఉండినట్లు వాడకంలో ఉంది. భాగవత దశమ స్కందంలో బమ్మెర పోతనామాత్యుడు, గోపభామలు "మార్గశీర్షవ్రతం" జరిపారని పేర్కొన్నాడు. కోటిసూర్య గ్రహణ స్నాన తుల్య ఫలాన్ని ఇచ్చే మార్గశిర శుక్ల ప్రతిపద, ఉమామహే శ్వర, అనంత తృతీయ, యోగ తృతీయ, నామ తృతీయ, అనబడే శుక్ల తృతీయ నాడు రంభావ్రతం, చవితి నాడు వినాయక చతుర్థి వ్రతం, పంచమి నాడు దక్షిణాత్యుల నాగపూజ, శివుని రెండవ కుమారుడు, కుమారస్వామి, కార్తికేయుడు స్కందుడు, గుహుడు, షణ్ముఖుడైన సుబ్రహ్మణ్య స్వామిని కొలిచే సుబ్బారాయుడి ష్టినాడు స్కంద వ్రతం, బ్రహ్మచారి పూజ, సర్పపూజ, సప్తమి సూర్య ఆరాధన, నందా సప్తమీ వ్రతం, అష్టమి నాడు కాల భైరవ పూజ, నవమి నాడు నందిని దేవి పూజ, దశమి నాడు ఆరోగ్య వ్రతం, మోక్షదైకాదశి, సౌఖ్య దైకాదశి అని పిలువబడే ఏకాదశి విష్ణు ఆరాధన, త్రయోదశి హనుమత్ వ్రతం, ద్వాదశి నాడు తెలుగు వారి ఇలవేలుపు అయిన వేంకటేశ్వరుని పుష్కరిణికి తీర్థదినంగా, త్రయోదశిన గోదావరి ప్రాంత హనుమజ్జయంతిగా, చతుర్దశి దత్తాత్రేయ ఆరాధన పౌర్ణమి నాడు దత్తజయంతి, చంద్రపూజ, యమా రాధన, కృష్ణపక్ష ద్వాదశి మల్లన్న ద్వాదశిగా, చతుర్ధశి మాస శివరాత్రి, వ్రత నిష్ణాపరులకు ఆచరణలో ఉన్నాయి. కార్తిక పౌర్ణమి నుండి మార్గశిర పౌర్ణమి వరకు యమధర్మ రాజు కోరలు తెరుచుకొని ఉంటాడు, ఈ రోజుల్ని యమ దంష్ట్రలుగా చెబుతారు. ఈ కాలంలో జనం వివిధ ఆనారోగ్య సమస్యలతో బాధపడు తుంటారు. మార్గశిర పౌర్ణమితో ఈ అనేక రకమైన వ్యాదులు, అనారోగ్య సమస్యలు తొలగుతాయి కాబట్టి యముని పట్ల కృతజ్ఞత పూర్వకం గా మార్గశిర పౌర్ణమినాడు యమధర్మ రాజుని ఆరాధిస్తారు. ఈ పౌర్ణమిని కోరల పున్నమి, నరక పౌర్ణమి అని కూడా పిలుస్తారు. మహర్షి అత్రి, మహా పతివ్రత అనసూయలకు మార్గశీర్ష పౌర్ణమి నాడు గురు స్వరూపంగా త్రిగుణాత్ముడు, త్రిముఖ దేహుడు దత్త రూపంలో జన్మించిన "దత్తాత్రేయుని జయంతి"ని మహారాష్ట్ర, తెలుగు రాష్ట్రాలలో వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఇవి కాకుండా ధనుర్మాసం, లక్ష్మీవారం గురువారం, షష్టీవారాలు ప్రసిద్ధాలు. జ్ఞానమును పెంపొందించే ధనుర్మాసంలో ఓంకారాన్ని ధనువుగా, ఆత్మను బాణంగా, బ్రహ్మమును లక్ష్యంగా చేసుకుని, సాధకులు నిర్మల, నిశ్చల మనస్కులై ఏకాగ్రత చిత్తంతో ధ్యానం చేస్తే, త్వరగా లక్ష్య సిద్ధి కలగు తుందనేది విశ్వాసం.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# యాంటీ మైక్రోబియల్ నిరోధకతను కలిసి నివారిద్దాం!

**ప్రపంచ యాంటీమైక్రోబియల్ అవగాహన వారం**
**(18 – 24 నవంబర్ 2022)**




వ్యాధులను కలిగించే బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్, పారాసైట్ లు మందులకు లంగని స్థితిని యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏ ఎం ఆర్) అంటరు. ఫలితంగా అంటువ్యాధుల నిలువరింత కష్టమై, చికిత్స అసాధ్యమై, ప్రాణనష్టం వాటిల్లుతది. యాంటీ మైక్రోబియల్ నిరోధకత ప్రపంచంలోని పది ప్రజారోగ్య ముప్పులలో ఒకటి. ఏ ఎం ఆర్ పట్ల అవగాహన కోసం ఏటా ఒక వారం పాటించాలని 2015 మే లో భారత్ అధ్యక్షతన జరిగిన 68వ వరల్డ్ హెల్త్ అసెంబ్లీలో తీర్మానం చేసినరు. ఆ తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో మూడవ శుక్రవారం నుంచి వారం పాటు అవగాహన సప్తాహం పాటిస్తున్నరు. ఆ సందర్భానికి ఏటా ఒక నినాదం కూడా ఎంపిక చేస్తరు. ఈ 2022 సంవత్సరపు నినాదం "ప్రివెంటింగ్ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ టుగెదర్". ఈ సప్తాహాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ ఎచ్ ఓ)తో పాటు వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్ (డబ్ల్యూ ఓ ఏ ఎచ్), ఫూడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ ఏ ఓ), యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ (యూ ఎన్ ఈ పి) కలిసి నిర్వహిస్తున్నయి.


ఏ ఎం ఆర్ వల్ల 2019లో ప్రపంచవ్యాప్తంగా 12 లక్షల 7 వేల మరణాలు సంభవించిన యని అంచనా! నవజాత శిశు మరణాలకు అంటు ప్రధాన హేతువు. కొత్త క్షయవ్యాధి గ్రస్తులలో 3.4% కేసులు బహుళ ఔషధాలకు తట్టుకొనే రకం బయట పడుతున్నయి. చాలా అంటులు (ఇన్ఫెక్షన్స్) మందులకు లంగని మొండి సూక్ష్మజీవుల (సూపర్ బగ్స్) వల్ల వస్తున్నయి. విచక్షణారహిత యాంటీ మైక్రోబియల్ మందుల వినియోగం ఈ దుస్థితికి కారణం. మనుషులు జంతువుల చికిత్సలోనే కాక, మాంసం పాడి పరిశ్రమ, వ్యవసాయ రంగంలోనూ విచ్చలవిడిగా యాంటీ మైక్రోబియల్ మందులు వాడుతున్నరు. ఈ యాంటీ మైక్రోబియల్ మందులలో బ్యాక్టీరియా, వైరస్ లు, శిలీంద్రాలు, పరాన్నజీవుల మీద పనిచేసే వాటిని వరుసగా యాంటీ బయోటిక్స్, యాంటీ వైరల్స్, యాంటీ ఫంగల్స్, యాంటీ పారాసైటిక్స్ అంటరు.

వ్యాధికారక సూక్ష్మజీవులు మనుషులు, జంతువులు, మొక్కలు, ఆహారం, పర్యావరణంలో అంతటా కనిపిస్తున్నయి. పర్యావరణంలోని నీరు, నేల, గాలి హానికారక సూక్ష్మజీవులతో కలుషితమై పోతున్నయి. కనుక మనుషుల ఆరోగ్య నిపుణులతో పాటు, పశువైద్యులు, వ్యవసాయ నిపుణులు, ఆహార నిపుణులు, పర్యావరణవేత్తలు, ప్రభుత్వాలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కఅషి చేయవలసి ఉంటుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎప్పటికప్పుడు యాంటీ మైక్రోబియల్ ఔషధాల వినియోగంపై మార్గదర్శకాలు విడుదల చేస్తున్నది. వైద్య శాస్త్రం, దంతవైద్యం, ఔషధకల్పన శాస్త్రం, పశువైద్య శాస్త్ర విద్యార్థులతో ఏర్పడిన వరల్డ్ హెల్త్ స్టూడెంట్స్ అలయన్స్ కూడా ఈ విషయమై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నది.

యాంటీ మైక్రోబియల్ ఔషధాలు వివేచనతో వినియోగించ వలసినయి. అన్ని హాస్పిటల్స్ లో ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ మరియు యాంటీ మైక్రోబియల్ పోలిసీ ఉండాలె. మెడికల్ ప్రాక్టిషనర్ లు యాంటీ మైక్రోబియల్ మందులు వ్రాసేటప్పుడు ఫార్మసిస్ట్ లు, మైక్రోబయాలజిస్ట్ ల సమన్వయంతో ఎంపిక చేసికోవాలె. వినియోగదారులు యాంటీ బయోటిక్స్ తో సొంత వైద్యాలు చేయవద్దు. వ్రాసిన మందులు పద్ధతి ప్రకారం పూర్తిగా వాడాలె. పశువైద్యం, వ్యవసాయం విషయంలోనూ నిపుణులను సంప్రదించాలె.

వ్యాక్సిన్ ద్వారా నివారించ కలిగే జబ్బులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ ఇప్పించు కోవాలె. దగ్గు తుమ్ము వచ్చినప్పుడు పిడికిలి, అరచేతులు పెట్టకూడదు. మోచేతికి పైన, భుజానికి దగ్గరగా నోరు ముక్కు ఆనించి దగ్గవచ్చు, తుమ్మవచ్చు. దగ్గు తుమ్ము సరియైన పద్ధతి వల్ల చాలా ఇన్ఫెక్షన్స్ అరికట్టవచ్చు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యం, మంచి నీరు, మంచి ఆహారం వల్ల యాంటీ మైక్రోబియల్ ఔషధాల అవసరాన్ని తగ్గించు కోవచ్చు.



డాక్టర్ రాపోలు సత్యనారాయణ
94401 63211
(వ్యాసకర్త ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ జీవితకాల సభ్యుడు)

## దేశాలకు వెళ్లే వారి కోసం
# ఫేక్ సర్టిఫికెట్లు
### ముఠాను అరెస్ట్ చేసిన ఎస్‌వోటి పోలీసులు

**హైదరాబాద్,నవంబర్23(ప్రజామంటలు):** యూఎస్, యూకే అబ్రాడ్‌కు వెళ్ళే గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ లేని వారికి ఫేక్ సర్టిఫికెట్ లను అందిస్తున్న ముఠాను ఎల్బీ నగర్ ఎస్ఓటి పోలీసులు చైతన్యపురిలో అరెస్ట్ చేశారు. దేశంలో పలు యూనివర్సిటీల ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లను తయారు చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుండి ఉస్మానియా యూనివర్సిటీ, జెఎన్టీయూ, ఎన్జీ రంగా, ఆంధ్రా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, గీతం యూనివర్సిటీ, గుల్బర్గా యూనివర్సిటీ ఇలా 12 యూనివర్సిటీలకు చెందిన ఫేక్ సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి జిల్లా రామన్నపేటకు చెందిన మిర్యాల ఆనంద్ కుమార్ వెబ్ డిజైనింగ్ నేర్చుకొని చింతలకుంట శక్తి నగర్‌లో నివాసం ఉంటూ ఫ్లెక్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. మలక్ పేటకు చెందిన మ్లలెపాక హేమంత్ ల సహకారంతో ఫేక్ సర్టిఫికెట్ తయారు చేసి విక్రయిస్తున్నారు. ఒక్కో సర్టిఫికెట్ కు రూ.50 నుండి 60 వేలు తీసుకుంటున్నట్లు సీపీ మహేశ్ భగవత్ తెలిపారు. కేసు ఇంకా విచారణలో ఉందని... మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గతంలో ఇలా ఫేక్ సర్టిఫికెట్ తయారు చేసిన వారిపై పీడీ యాక్ట్లు కూడా నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

## మంత్రి మల్లారెడ్డి బంధువు ప్రవీణ్ రెడ్డి డిశ్చార్జ్
### ఆస్పత్రి వద్ద భారీగా పోలీసుల మొహరింపు

**హైదరాబాద్,నవంబర్23(ప్రజామంటలు):** మంత్రి మల్లారెడ్డి ఐటీ అధికారులు సోదాల అంశంలో కొత్త కొత్త ట్విస్టులు బయటికొస్తు న్నాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మంత్రి మల్లారెడ్డి బంధువు ప్రవీణ్ రెడ్డి డిశ్చార్జ్ అయ్యారు. ఆస్పత్రిలో ప్రవీణ్ రెడ్డితో పాటు మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డికి ట్రీట్ మెంట్ అవసరం లేదని నిర్ధారణకు వచ్చిన ఐటీశాఖ అధికారులు... ప్రవీణ్ రెడ్డిని డిశ్చార్జ్ చేశారని తెలుస్తోంది. మరోవైపు.. ఇప్పటివరకు మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి ఆరోగ్యంపై మల్లారెడ్డి ఆస్పత్రి వర్గాలు బులెటిన్ విడుదల చేయలేదు. 12 గంటలు గడిచినా అధికారికంగా హెల్త్ బులిటిన్ విడుదల చేయలేదు. ఇటు ప్రవీణ్ రెడ్డి సమాచారం కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం ఆస్పత్రి వద్ద సెక్యూరిటీ సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్పత్రి బయట మాత్రం సీఆర్ పీఎఫ్ బలగాలు ఉన్నాయి. ఇంకోవైపు మల్లారెడ్డి ఆస్పత్రిలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగు తున్నాయి. ఇంతకుముందు.. మంత్రి మల్లారెడ్డి ఇంట్లో పని మనిషికి ఫిట్స్ రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం మల్లారెడ్డి నివాసం వద్ద టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. మరోవైపు ఎలాంటి ఉద్రిక్తత తలెత్తకుండా పోలీసులు బందోబస్తులో ఉన్నారు.

### పోడు పట్టాలిస్తానని
## మాట తప్పిన కెసిఆర్
### తుడుందెబ్బ నేతల నిరసనలు

**ఆదిలాబాద్,నవంబర్23(ప్రజామంటలు):** ఉట్నూరులో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నేతలు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలు ఫారెస్ట్ అధికారుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తోందని ఆరోపించారు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ హత్య ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనన్నారు. పోడు భూములకు పట్టాలిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన కేసీఆర్ మాట తప్పారని ఫైర్ అయ్యారు. పోడు భూముల సమస్యను కుర్చీ వేసుకుని పరిష్కరిస్తానన్న సీఎం.. ఏళ్లుగా నాన్చటంతో రోజూ ఏదో ఒక చోట ఫారెస్ట్ అధికారులు, పోడు రైతులకు మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. పోడు సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే శ్రీనివాసరావు చనిపోయారన్నారు.

## రాజకీయ కుట్రలో భాగంగానే
# ఐటీ దాడులు
### తామేం దొంగ దందాలు చేయడం లేదన్న మంత్రి
### ఐటి అధికారుల తీరుపై మండిపడ్డ మల్లారెడ్డి
### కక్షసాధింపు చర్యల్లో భాగమే అన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**హైదరాబాద్,నవంబర్23(ప్రజామంటలు):** రాజకీయ కుట్రలో భాగంగానే ఐటీ దాడులు చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి ఆరోపించారు. తామేం దొంగ దందాలు చేయడంలేదని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగానే తనతో పాటు తన బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. తన కొడుకును వేధించడంతోనే ఆస్పత్రి పాల య్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మహేందర్ రెడ్డికి హాస్పిటల్ లో చికిత్స కొనసాగుతోందని చెప్పారు. ప్రవీణ్ రెడ్డికి కూడా ట్రీట్‌మెంట్ నడుస్తోందని అన్నారు. సోదాల పేరుతో దౌర్జన్యం చేయడం సరికాదని మల్లారెడ్డి వాపోయారు. హాస్పిటల్‌లో ఉన్న కొడుకు మహేందర్ రెడ్డిని పరామర్శించిన అనంతరం మల్లారెడ్డి బోయిన్ పల్లిలోని నివాసానికి చేరుకున్నారు. ఉదయం నుంచి ఆయన ఆస్పత్రి వద్దే ఉన్నారు. టీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ నాయకులు మహేందర్ రెడ్డిని పరామర్శించారు. మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు కంటిన్యూ అవుతున్నాయి. ఆయన నివాసం నుంచి అధికారులు భారీ మొత్తంలో నోట్ల కట్టలు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలావుంటే ఐటీ దాడులనేవి అందరికీ సహకరించే విధంగా ఉండాలి గానీ, మనుషుల్ని హింసించి, చెయ్యి చేసుకోవడం, కొట్టడం పద్ధతి కాదని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. ఐటీ దాడులను నిరసిస్తూ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా నిరసనలు చేశారు. నిన్నటి నుండి మంత్రి మల్లారెడ్డితోపాటు ఆయన కొడుకులు, అల్లుడు, బంధువుల ఇండ్లలో దాడులు



చేయడమేంటని ప్రశ్నించారు. అందులో భాగంగా మర్రి రాజశేఖర్ రెడ్డి ఇంటి వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ఆందోళన చేశారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎలాంటి రైడ్ అయినా చేయొచ్చు... కానీ కష్టపడి పని చేసుకునే వాళ్ళని టాగంట్ చేయడం బీజేపీ ప్రభుత్వానికి తగదని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు చెప్పారు. ఎవరైతే ఐటీ దాడులతో మల్లారెడ్డి కుటుంబాన్ని వేధిస్తున్నరో వాళ్లపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తమకు కూడా టైం వస్తదని మండిపడ్డారు.



## డిసెంబర్ చివరకు మీడియా అకాడమి భవనం
### అధికారులను ఆదేశించిన మంత్రి వేముల

**హైదరాబాద్,నవంబర్23(ప్రజామంటలు):** రాష్ట్ర మీడియా అకాడమి భవనాన్ని డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డిని ఆదేశించారు.

మంత్రిని మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ బుధవారం కలిసి, అకాడమి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వినపత్రాన్ని అందజేశారు. ఇటీవల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జరిగిన మీడియా సెమినార్‌లో మంత్రి కేటీఆర్ అకాడమి భవనాన్ని త్వరగా పూర్తి చేసి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సెక్రటేరియట్, అమర వీరుల స్తూపం ప్రారంభోత్సవం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలు వచ్చే జనవరి రెండోవారంలో ముఖ్యమంత్రి ప్రారభిస్తారని, వాటితోపాటు నాంపల్లి, చాపెల్ రోడ్డులో ఉన్న మీడియా అకాడమి భవనాన్ని సైతం సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా చూడాలని అల్లం నారాయణ మంత్రిని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి.. పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు.

## కూసుకుంట్లకు మంత్రి ఎర్రబెల్లి అభినందనలు
### గెలపించినందకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

**హైదరాబాద్,నవంబర్23(ప్రజామంటలు):** మునుగోడు ఉపఎన్నికల్లో విజయం సాధించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఎమ్మెల్యే కూసుకుంట్ల మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన విజయం కోసం కృషిచేసిన మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్



రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి ఉన్నారు. 3న జరిగిన మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బీజేపీ అభ్యర్థిపై ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రచారంలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి.. చండూరు మున్సిపాలిటీలోని రెండు వార్డులకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

## పేదల భూములను
# కబ్జాచేసిన రామోజీ
### పట్టాలు ఇచ్చిన స్థలంలో ఇళ్లు కట్టివ్వాలని ధర్నా

**రంగారెడ్డి,నవంబర్23(ప్రజామంటలు):** ఇంటి స్థలాలు ఇచ్చిన పేదలకు డబుల్ బెడ్ రూంలు కట్టివ్వాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయగా ఆ భూమి రామోజీ కబ్జా చేశారని ఆరోపించారు. పేదలకు ఆ భూముల చూపించాలని ఇండ్ల పట్టాదారులు, సీపీఎం నాయకులు ధర్నా చేపట్టారు. 2007లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నాగాన్ పల్లి రెవెన్యూ గ్రామంలో 189, 203 సర్వే



నంబరులో 18 ఏకరాల్లో 700 మందికి ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమయంలో పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ప్రస్తుతం 189, 203 సర్వే నంబరులలో వున్న భూమికి రామోజీ రావు గేట్లు పెట్టి పేదలను లోపలకు రానివ్వడం లేదు. పేదల భూములు రామోజీ ఫిల్మ్ సిటీకి ఇవ్వాలని ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. అడిగిందే తడవుగా 2017లో 295 ఏకరాలను కేటాయించేందుకు ప్రభుత్వం పావులు కదిపింది. దీంతో 2007లో ఇండ్ల పట్టాలు పొందిన పేద కుటుంబాల ప్రజలు, సీపీఎం నాయకులు బుధవారం రామోజీ ఫిల్మ్ సిటీలో వున్న భూములను ముట్టడించారు. తమకు చూపించిన ఇండ్ల స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోనివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు పట్టాలు ఇచ్చిన వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. లేనిచో ఇక్కడే గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పరచు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాయాపోల్, నాగన్ పల్లి, పొల్కంపల్లి గ్రామాల ప్రజలు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. సీపీఎం ధర్నాతో రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

# రాముడి పేరుతో బీజేపీ రౌడీయిజం...

**(మొదటి పేజీ తరువాయి)**

ఇట్ల చేస్తున్నారు ?" అని నిలదీశారు.

మన ఎమ్మెల్యేలను కొలుగోలు చేయడానికి వచ్చిన వాళ్లు బీజేపీ జాతీయ అగ్రనేత బీఎల్ సంతోష్ పేరు ప్రస్తావించారని కాబట్టి ఆయనను విచారణకు రమ్మని సిట్ అధికారులు పిలుస్తే రావడం లేదని తెలిపారు. ఎందుకు అంత భయమని ప్రశ్నించారు. "మన దగ్గర దొరికిన దొంగలను విచారణ చేయవద్దట. యాదగిరిగుట్టలో బండి సంజయ్ దొంగ ప్రమాణాలు చేశారు. నిన్న ఏడ్చాడు ఎందుకు ఏడ్చాడో నాకు అర్థం కాలేదు. దొరికిన దొంగను అరెస్టు చేయకుండా కోర్టుకు వెళ్తే విచారణకు రావాల్సిందేనని బిఎల్ సంతోష్ కి కోర్టు ఆదేశించింది. అయినా కూడా ఆయన విచారణకు హాజరుకావడం లేదు. మన మంత్రులు ఐటి,ఈడి, సిబిఐ వాళ్లు పిలిస్తే వెళ్తున్నారని కానీ బిఎల్ సంతోష్ ఎందుకు రావడం లేదు అన్నది ప్రజలు ఆలోచించాలి" అని కవిత కోరారు.

దొంగ యూనివర్సిటీ అయిన వాట్సాప్ యూనివర్సిటీ లో బిజెపి తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే బీడీ కార్మికులకు 2000 రూపాయల పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. కానీ ఆ 2000 మొత్తం మోడీ ఇస్తున్నట్లు ఆ వాట్సాప్ లో బిజెపి ప్రచారం చేస్తున్నదని, అటువంటి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని కాపీ కొట్టి నా మోడీ పీఎం కిసాన్ యోజన అనే పథకం పెట్టారని, పథకం పెట్టిన నాడు 13 కోట్ల మంది రైతుల కు ఇస్తున్నామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు అది మూడు కోట్లకు తగ్గించారని, పథకం నుంచి 10 కోట్ల మంది రైతులను తప్పించారని వివరించారు. ఈ విషయాలన్నిటిని, బిజెపి తప్పులను ఎండగట్టాలని అన్నారు.

రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా తెలంగాణకు ఎందుకు వచ్చారో ఆయనకే తెలియదని, తెలంగాణకు ఏం చేస్తారో కూడా చెప్పలేదని అన్నారు. దక్షిణ తెలంగాణలో మునుగోడు లో ఉప ఎన్నిక జరుగుతుంటే ఆయన ఉత్తర తెలంగాణ మీదుగా నడుచుకుంటూ వెళ్లిపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ నేతలవన్నీ ఉత్తర కుమార మాటలేనని, కాబట్టి కాంగ్రెస్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎల్లారెడ్డి ఎప్పటికీ గులాబీ కండువాకు కంచుకోటగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ యువకులకే 95% ఉద్యోగాలు కల్పించడానికి వీలుగా రాష్ట్రపతి ఉత్తర్వుల సవరించాలని కేంద్రానికి ప్రతిపాదించామని, ఆ తర్వాత రాజకీయ చరిత్ర వల్ల అక్కడి నుంచి ఆమోదం వచ్చిన తర్వాత ఉద్యోగాలు నోటిఫికేషన్లను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. దాంతో 96 వేల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు.

కెసిఆర్ ఏ పని కూడా మీద ఉట్టి ఉట్టిగా చేయరని, పకడ్బందీగా చేస్తారని చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని 100 సంవత్సరాలుగా గిరిజనులు పోరాటం చేస్తున్నారని, కానీ అప్పటి ప్రభుత్వాలు ఏమీ పట్టించుకోలేదని గిరిజనులకు గౌరవం కూడా ఇవ్వలేదని కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం తండాలను గ్రామ పంచాయతీలుగా



మార్చడమే కాకుండా సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని, అందుకోసం జిల్లాకు రూ. 10 లక్షల చొప్పున అందిస్తోందని వివరించారు.

గిరిజన రిజర్వేషన్ల పెంపుని మోదీ ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెంచకున్నా సరే సీఎం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలని అన్నారు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ 10 శాతం రిజర్వేషన్ తోని గిరిజనులకు కలిగే లాభం గురించి తండాల్లోకి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

చంద్రబాబు బలమైన నేతగా ఉన్న సమయంలో కేసీఆర్ బయటకువచ్చి తెలంగాణ కోసం నడుంబిగించారని, రాష్ట్రం వస్తేనే మన బతుకులు బాగుపడుతాయని కేసీఆర్ విశ్వసించారని గుర్తు చేశారు. 2001లో పార్టీ పెట్టిన కొద్ది నెలలకే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయని, అత్యంత రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించి ఈ ప్రాంతం మొత్తం 19 జడ్పిటిసిలను గెలిపించి జెడ్పి చైర్మన్ ఆనాడు కనీసం చేసుకొని టిఆర్ఎస్ పార్టీ రాజకీయానికి పునాది వేసిందని వివరించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ వెంట నిలబడ్డారని తెలిపారు. ఎవరు ఎన్ని మాటలు అన్నా సరే వెనక్కి తగ్గలేదు వెనక్కి తగ్గలేదు కాబట్టి ఇవాళ రాష్ట్రం వచ్చిందని, ఆ తర్వాత రెండు సార్లు ప్రజలు దీవించి అధికారమిచ్చారని, దాంతో అనేక కార్యక్రమాలు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ కార్యక్రమం అందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆ రకంగానే ఆలోచించారని ప్రాజెక్టులను అభివృద్ధి చేశారని కానీ రాజకీయాలను మాత్రం ఆలోచించలేదని తెలిపారు. ఈ ప్రతి మెట్టులో గులాబీ కార్యకర్తల పాత్ర కీలకమైనదని రాష్ట్రంలో దాదాపు 13వేల గ్రామపంచాయతీలు ఉంటే అందులో 95% సర్పంచులు ఎంపీటీసీలుగా టీఆర్ఎస్ కార్యకర్తలే ఉన్నారని తెలిపారు. ప్రజలతోని నిలబడి పనిచేస్తే ప్రజల ఆశీర్వాదం ఎప్పుడు ఉంటుందని రుజువైందని, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల మంది ఓటర్లు ఉంటే అందులో 50వేల మంది టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారని, ఒక్కొక్క కార్యకర్త ఒక్కొక్క ఇంటికెళ్లి టిఆర్ఎస్ చేస్తున్న కార్యక్రమాలు వివరిస్తే సురేందర్ మల్లొకసారి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుస్తారని చెప్పారు. సీఎం కెసిఆర్ ఆలోచన, మనస్సు, మేధస్సు ఎప్పుడు తెలంగాణ ప్రజలతోనే నిండి ఉంటుందని, గ్రామంలో ఉన్నటువంటి బూత్ కమిటీలు అన్నిటిని క్రియాశీలకం చేసుకోవాలని గ్రామ శాఖ అధ్యక్షులకు తెలిపారు. సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ పనులను మర్చిపోకూడదని ప్రభుత్వ ప్రభుత్వ పనులు చేయాలని అదే సమయంలో పార్టీ పనులు కూడా చేయాలని పార్టీ ఉంటేనే పదవులు వస్తాయన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు.

కార్యక్రమం ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తలను భాగస్వామ్యం చేయాలని కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని ప్రజా ప్రతినిధులు పని చేయాలని తెలిపారు.

కార్యకర్తలకు ఏ చిన్న ఆపద వచ్చిన పార్టీ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. మిషన్ భగీరథ కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్టు ఉచిత విద్యుత్తు రైతు బీమా వంటి పథకాల ద్వారా లబ్ది జరిగిందని తెలిపారు. మరి ఇన్ని కార్యక్రమాలు చేస్తూ రాజకీయంగా మనం ఎందుకు ఆగం కావాలని ప్రశ్నించారు.

## పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి
# ప్రభుత్వం కృషి
### - చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి

**హైదరాబాద్,నవంబర్23(ప్రజామంటలు):** పౌల్ట్రీ పరిశ్రమతో పాటు అన్నిరంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. నగరంలోని మాదాపూర్ హైటెక్స్‌లో ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాదాపూర్ హైటెక్స్ లో ఏర్పాటు చేసిన 14వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోను చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి అందించిన సహకారం మరువలేనిదన్నారు. పౌల్ట్రీ పరిశ్రమతో పాటు అన్నిరంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్న ఆయన.. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో పోషకాహార లోపాన్ని అధిగమించాలంటే అది పౌల్ట్రీ పరిశ్రమతోనే




సాధ్యమవుతుందన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గుడ్డును అందిస్తుందన్నారు. ఇలాంటి పథకాలు దేశంలోని అన్ని ప్రాంతాలు, ముఖ్యమంగా ఉత్తరాది రాష్ట్రాల్లో అమలు చేయాలని ఆయా ప్రభుత్వాలకు సూచించారు. కరోనా, ఇతర సమస్యలతో కోళ్ల పెంపకం, గుడ్ల ఉత్పత్తిలో నష్టం ఎక్కువ నష్టాలున్నాయని, పౌల్ట్రీ రైతులకు వ్యవసాయ హోదా కల్పించి, సబ్సిడీలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు డాక్టర్ తిరుపతి రెడ్డి, హర్షరెడ్డి, రాంరెడ్డి, ఫౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

### వికలాంగుల చట్టాలను మార్చాలనే
## కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

**జనగామ నవంబర్ 23 (ప్రజామంటలు):** వికలాంగుల చట్టాలను మార్చాలనే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు వికలాంగులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఎన్పిఆర్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పిలుపు నిచ్చారు.




బుధవారం ఎన్పిఆర్డీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సమీకృత భవనంలోని వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయంతి తో ఎన్పిఆర్డీ అఖిల భారత 3వ మహాసభల పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సారిగా డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్ నగరంలో ఎన్పిఆర్డీ అఖిల భారత 3వ మహాసభలు జరపడం అభినందనీయమని అన్నారు. ఈ మహాసభలో వికలాంగుల హక్కులు, సంక్షేమం గురించి చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సభ్యులు మామిడాల రాజేశ్వరి, పిట్టల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు బండవరం శ్రీదేవి, కొత్తపల్లి రమేష్, జిల్లా కోశాధికారులు నామాల రాజు, ఇట్టబోయిన మధు, జిల్లా కమిటీ సభ్యులు మోతె వేంకటమ్మ పాల్గొన్నారు.

### 2022-23 రాష్ట్ర కళోత్సవాలకు ఎంపికైన
## గౌతమ పాఠశాల విద్యార్థిని 'అక్షర'

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యా




సమగ్ర శిక్ష కళోత్సవ 2022- 23 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన శాస్త్రీయ నృ త్యాల పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన "గౌతమ ఆశ్రమ పాఠశాల" విద్యార్థిని అక్షర శాస్త్రీయ నృత్య పోటీలలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణమ్మ కైలాసం, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు.

### యాదగిరిగుట్టలో
## ఏఐటియుసి 3 వ రాష్ట్ర మహాసభలు
#### జగిత్యాలలో పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** కార్మికుల శ్రమ భద్రతకై ఈ నెల 27, 28, 29 రోజులలో జరిగే ఏఐటియుసి 3 వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జగిత్యాల జిల్లా కార్యదర్శి ఎండి. ముక్రం కోరారు.




బుధవారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో మహాసభల పోస్టర్ ను మునిసిపల్ కార్మికులతో ముక్రం ఆవిష్కరించారు. మహాసభలు ఈ నెల 27, 28, 29 తేదీలలో యాదగిరిగుట్టలో జరుగుతాయన్నారు. 27 న బహిరంగ సభ ఉంటుందని కార్మికులందరు ఈ మహాసభలకు విధిగా హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో ప్రస్తావించనున్నారని కార్మికులందరు భారీ ఎత్తున హాజరై ఈ సభను విజయవంతం చేయాలని ముక్రం కోరారు. ఈ కార్యక్రమమంలో అద్యక్షులు రమేష్, వెన్న సురేష్, భూమయ్య, నారాయణ, గంగాధర్, శంకర్, నక్క సురేష్, వినోద్,రాజేష్, ఆంజనేయులు, జనార్దన్, నర్సయ్య, జగన్, శంకర్ తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

### వెలమ సంక్షేమ మండలికి ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు
### అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఎనికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులలో కోశాధికారిగా మెన్నెని దామోదర్



రావు,సంయుక్త కార్యదర్శులుగా మాదాడి శ్రవణ్ రావు,ఐల్నేని కోటేశ్వరరావు, సంఘ నాయకులు శరత్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవగా వారికీ శుభాకాంక్షలు తెలిపి అభినందించిన ఎమ్మెల్యే.

# కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి

#### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పెన్షనర్స్ తరపున డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయం ఆవరణలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రి మోదీని కోరుతూ చేపట్టిన ప్రజా ప్రతినిధుల తో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక లేఖ తో పాటు పోస్ట్ కార్డు రాసి పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చే గౌరవ భృతియే పెన్షన్. అలాంటి భృతిపై పన్ను అన్యాయమేనన్నారు. బీజేపీ ఎం.పి. లు బండి సంజయ్, ధర్మపురి అరవింద్ తో పాటు కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ పదవుల్లో ఉన్న బీజేపీ నేతలు సత్వరం స్పందించాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు, పెన్షనర్స్ కు ఏ రాష్ట్రంలో లేని వేతనాలు, పెన్షన్లు ఇస్తుంటే వాటిలో దాదాపు 30 శాతం వరకు ఆదాయపు పన్ను కే వెచ్చిస్తు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో పెన్షనర్స్ ను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలనే డిమాండ్ తో నాలుగేళ్ళ నుంచి ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినప్పటికి పట్టించుకోకుండా ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే డిసెంబర్ చివరి వారంలో మళ్లీ ఢిల్లీ వెళ్లి ధర్నాలు చేసి రాష్ట్ర ఎంపీలను,కేంద్ర మంత్రులను కలిసి తమ డిమాండ్ ను పార్లమెంట్ లో వినిపించాలని కోరుతామన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆదాయపు పన్ను పరిమితిని రూ 2.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని పెన్షనర్స్ కు మద్దతునిచ్చిన టీ ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ భోగ శశిధర్, కో చైర్మన్ ఎం.డి. వకీల్ డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుంచి దరూర్ క్యాంపులో ఉన్న పోస్ట్ డబ్బా వరకు ర్యాలీగా వెళ్లి పెన్షనర్లు ప్రధాన మంత్రి కి పోస్ట్ కార్డుల పై వినతి రాసి పంపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం



విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వి.ప్రకాష్, ఎం.డి.యాకూబ్, పి.ఆశోక్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ, బోబ్బాటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మల్యాల్ అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు గంగాధర్, నాయకులు కొక్కుల నారాయణ, రాచకొండ శ్రీనివాస్, భీమయ్య, యూసుఫ్, హన్మాండ్లు, మధుసూదన్ రావు, గంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, కూసరి అనిల్ కుమార్, పంబాల రాం కుమార్, జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలు

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి 97వ జయంతిని పురస్కరించుకొని బుధవారం శ్రీ సత్య సాయి సేవా సమితి, జగిత్యాల వారి ఆధ్వర్యంలో సత్యసాయి బాబా వారి జయంతి సందర్భంగా వివిధ సేవా మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్ తెలియజేసారు. ఉదయం 97 కొవ్వొత్తులతో నగర సంకీర్తన, టవర్ వద్ద 1000 మందికి అల్పాహార వితరణ, మందిరంలో 30 మంది జంటలతో సామూహిక సత్యసాయి వ్రతాలు, అలాగే భక్తులందరి సహకారంతో 4 గురు స్కూల్ విద్యార్థినులకు విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత మరియు మున్సిపల్ చైర్ పర్సన్ డా బోగ శ్రావణి ల చేతుల మీదుగా నూతన సైకిల్స్ ని పంపిణీ చేయడం జరిగింది మరియు ఒక బీద మహిళకు కుట్టు మెషిన్ ని అందించడం జరిగింది. మరియు 1500-2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్ మరియు బొడ్ల జగదీశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 97వ జయంతి సందర్భంగా 5 రోజుల పాటు వివిధ సేవా మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు-200 మందికి చెద్దర్ల పంపిణి, పల్లకి సేవ, రక్తదాన శిబిరం, రోడ్లపై చలికి పడుకున్న వారికి బ్లాంకెట్స్ పంపిణీ, నూతన శిశువులకు స్వెటర్స్, అనాథశ్రమ సేవ, రుద్రాభిషేకం , వృద్ధాశ్రమ సేవ , వీధులలో నారాయణులకు బ్రెడ్ అండ్ బనానా పంపిణీ వంటి తదితర కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సత్యసాయి సేవా సంస్థ పేరుకు తగ్గట్టుగానే ఎన్నో సేవలు చేస్తున్నదని, ఈ రోజు బాబా వారి పుట్టినరోజు సందర్భంగా పాల్గొనడం ఆనందంగా ఉందని , ఈ రోజు వారి కూతురు పెళ్లిరోజు కూడా కావడంతో 10,000 రూపాయలు సంస్థకి అందచేసి ఏదైనా సేవా కార్యక్రమం లేదా అన్నదానానికి వాడమని తెలిపారు. అలాగే నూతన హాస్పిటల్ ఎమ్మెల్యే ఫండ్ నుండి 3 లక్షల రూపాయలు కేటాయించి ఒక రూమ్ ఏర్పాటు చేసి అన్నదానం తిరిగి హాస్పిటల్ లో ఆరంభించేలా సహకారం చేస్తానని హామీ ఇచ్చారు. సంస్థ తరపున శాలువ మరియు



మెమెంటో తో అతిథులను సత్కరించడం జరిగింది. ఈ రోజు కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, కోటగిరి మహేందర్, ఎర్ర సత్తయ్య, ఆర్వపేల్లి ఆనంద్, గుండ రాజశేఖర్, గందె శ్రీకాంత్, మామిడాల చంద్రయ్య, వంగల లక్ష్మీనారాయణ, బట్టు భాస్కర్, నారాయణ్ సింగ్, మహేష్, సాయికిరణ్ మరియు మహిళా విభాగం నుండి చిటుమల్ల జయశ్రీ, బట్టు శ్రీలత, అర్వపేల్లి వీణ, జైశెట్టి విజయ, బొడ్ల వసంత, తాటిపర్తి స్వప్న, వూటూరి అనురాధ, కోటగిరి స్వరూప, పాంపట్టి సులోచన తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రులకు మహర్దశ

#### సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

**ధర్మపురి నవంబర్ 23 (ప్రజామంటలు):** పేద ప్రజలకు విద్యా వైద్య భారం కాకుండదనే ఉద్దేశంతో, తెలంగాణ వ్యాప్తంగా మెడికల్ కాలేజిలతో పాటు, ప్రభుత్వ దవాఖానాలను కేసిఆర్ నేతృత్వం లోని తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ధర్మపురి నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి హరీష్ రావు పర్యటన ఏర్పాట్లను, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యవేక్షించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటిస్తారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. గురువారం మంత్రి హరీష్ రావు హైదరాబాద్ నుండి నేరుగా ధర్మపురి మండల కేంద్రానికి చేరుకొని ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన తర్వాత 10 పడకల ఐసీయూ కేంద్ర నిర్మాణానికి భూమిని పూజ చేయనున్నారని, అనంతరం యాభై పడకల ఆసుపత్రి నిర్మాణపు పనులను మంత్రి హరీష్ రావు పరిశీలించి, నూతన డయాలసిస్ కేంద్రంఆక్సీజన్ ప్లాంట్ ను మంత్రి హరీష్ రావు ప్రారంభించనున్నట్లు మంత్రి వివరించారు. తర్వాత అక్కడి నుండి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల నందిమేడారం చేరుకొని, 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం అక్కడే ఏర్పాటు




చేసిన పబ్లిక్ మీటింగ్ లో మంత్రి హరీష్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ధర్మారం మండలం నందిమేడారం లో నిర్వహించనున్న సభ ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. సభ వచ్చేవారికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలనీ నిర్వాహకులకు సూచించారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు మంత్రి ఈశ్వర్ వెంట ఉన్నారు.



తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి పోస్ట్ కార్డ్ ల ఉద్యమాన్ని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బోల్లం విజయ్, కోశాధికారి విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు, నాయకులు, తదితరులు

### ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
## జన్మదిన వేడుకలు

**హుజూరాబాద్ నవంబర్ 23 (ప్రజామంటలు):** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 55వ జన్మదిన వేడుకలను బుధవారం హుజురాబాద్ హైస్కూల్ గ్రౌండ్లో ఉదయం 7:30 కు కేక్ కట్ చేసి ఘనంగా



నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ మేకల రవీందర్ జిల్లా కార్యదర్శి బండారు సదానందం, బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు రమేష్ అడ్వకేట్, భోగం రమేష్ హుజురాబాద్ మండల బిఎస్పి అధ్యక్షులు రామ్ శ్రీనివాస్, హుజురాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గరవేణి శ్రీకాంత్ పాల్గొని గ్రామంలో పోలీస్ ఎస్ఐ ఉద్యోగులకు ప్రిపరేషన్ అవుతున్న వారికి అరటి పండ్లు పంపిణీ చేసి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన సేవలను తెలియజేయడం జరిగింది.

### తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు
## బాలల పరిరక్షణ విభాగం అధికారుల పరామర్శ

**మల్లాపూర్ నవంబర్ 23(ప్రజామంటలు):** ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న తల్లిదండ్రులను కోల్పోయి దీనస్థితిలో ఉన్న ఇద్దరు పిల్లలను జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో జిల్లా బాలల



పరిరక్షణ విభాగం అధికారులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. పిల్లలను 18 సంవత్సరాల వచ్చేవరకు ఏమైనా అవసరాలు ఉన్న మహిళలు పిల్లలు వికలాంగుల శాఖ ద్వారా అందిస్తామని తెలపడం జరిగింది. పిల్లలు చదువుకుంటే గవర్నమెంట్ ఆధీనంలో నడిచే వసతి గృహాలలో ఉంచి చదివిస్తామని మరియు అన్ని రకాలుగా సహాయం అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు కౌన్సిలర్ ఏ. శ్రీనివాస్, సామాజిక కార్యకర్త జి. గంగాధర్, ఐసిడిఏ సూపర్వైజర్ షైనీ మాథ్యూ, వల్గొండ సర్పంచ్ దండిక గంగు రాజన్న, ఎంపీటీసీ సుజాత నరేష్ రెడ్డి, తండా సర్పంచ్ కమల రాజు, అంగన్వాడీ టీచర్స్ పి. వకుల సఫియా బేగం పాల్గొన్నారు.

## కళాకారుల సమావేశం

**ఎల్కతుర్తి నవంబర్ 23 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని బస్టాండ్ ఆవరణలో కళాకారులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. కళాకారులు అన్ని రంగాల్లో రాణించాలని వివిధ రంగాలలో కళాకారులు పాల్గొని



ప్రసంగించారు యక్షగాదా కళాకారులు రేణిగుంట్ల సాంబయ్య మాట్లాడుతూ అనేక రంగాలలోను కళాకారులు కలరు వారందరికీ ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అందడం లేదని అన్నాడు కళాకారులందరిని గుర్తించి ఇప్పటికైనా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అందించాలని సమావేశానికి వచ్చిన కళాకారులు కోరినారు ప్రభుత్వం ఇస్తున్న 3000 పెన్షన్ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నెలకు 7000 పెన్షన్ ఎల్ఐసి జీవిత బీమా 10 లక్షల రూపాయలు అర్హులైన కళాకారులు అందరికీ ఉద్యోగాలు నిరుపేద కళాకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నెలకు 35 కిలోల రేషన్ కార్డు ఉచిత బియ్యం రైల్వే పాసులు బస్సు పాసులు ప్రభుత్వం అందించాలని కోరినారు ఒగ్గు కళాకారులు గొర్రె ఎర్రయ్య అల్లి అయిలయ్య జంగం శీను అల్లి బిక్షపతి మాటూరు లింగమూర్తి, వల్లాల సావిత్రి, పాములపర్తి రత్నకుమారి, వడ్డేమో కోమల కోరే బిక్షపతి, గడ్డం రాజేష్, పైడిపల్లి కుమారస్వామి, ఆరేపల్లి స్వరూప, మన్నుర్తి శ్రీను, ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ షాపును తనిఖీ చేసిన
## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ నవంబర్ 23 (ప్రజామంటలు):** సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ, రేషన్ షాపును జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సందర్శించారు. వినియోగదారులకు అందుతున్న సేవలను ఆయన



స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని ఆయన అన్నారు, రేషన్ దుకాణంలో నిబంధనల ప్రకారం అన్నీ ఉన్నాయా అని తెలుసుకున్నారు, బయోమెట్రిక్, విధానం ఐరిష్, మాస్టర్స్ స్టాకు వివరాలు సంబంధిత డీలర్ ను అడిగి తెలుసుకున్నారు.వినియోగదారుల పౌర సేవల చార్టును పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణి చేయాలన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారిణి, రోజా రాణి, డిఎం సంధ్యారాణి, రేషన్ షాపు డీలర్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు లబ్ధిదారుని యూనిట్ పరిశీలించిన కలెక్టర్

**జనగామ నవంబర్ 23 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో భాగంగా లబ్ధి పొందిన దేవరుప్పుల మండలం, లోని బంజర గ్రామవాసి సంగి నర్సయ్య, జనగామ జిల్లా



కేంద్రంలో మెన్స్ వేర్ హబ్ క్లాత్ స్టోర్స్, ను దళిత బంధు పథకం ద్వారా ఏర్పాటు చేసుకున్నారు. అందులో భాగంగా లబ్ధి పొందిన ఆయన ఈ షాపు ద్వారా పొందుతున్న లాభాలను ప్రస్తుత పరిస్థితులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుడు అతనికి దళిత బంధు పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని తద్వారా తాను తన కుటుంబం మంచి లాభాలు ఆర్జిస్తున్నామని నర్సయ్య చెప్పారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య షాపులోని ట్రయల్ రూమ్, స్టాక్,ను పరిశీలించి భవిష్యత్తులో మంచి లాభాలు ఆర్జించి వ్యాపారం ముందుకు తీసుకుపోవాలని ఆయన సూచించారు. కలెక్టర్ వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, షాపు యజమాని సంగి నర్సయ్య, ఉన్నారు.

### సౌందర్యలహరి బృందంచే
## సామూహిక పారాయణం

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** సౌందర్యలహరి మహిళ బృందం, జగిత్యాల బ్రాహ్మణ వీధి శ్రీరామ మందిరంలో బుధవారం సాయంత్రం







సౌందర్యలహరి సామూహిక పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు నాడు ఏదైనా ఒక గుడిలో సామూహిక పారాయణం నిర్వహిస్తున్నామని అన్నారు. జగద్గురు ఆదిశంకరాచార్య విరచితమైన సౌందర్యలహరి పారాయణం చేయడము పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆది శంకరాచార్యుల వాక్కును సార్ధకం చేసుకోవడానికి గాను మహిళలమంతా సామూహికంగా ప్రతి అమావాస్య నాడు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## శ్రీ సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** శ్రీ సత్య సాయిబాబా వారి జన్మదిన వేడుకలలో భాగంగా, ఈరోజు శ్రీ సత్యసాయి బాబా జన్మదినం పురస్కరించుకుని, సత్యసాయి నిత్య యోగ సత్సంగ్ గ్రూప్ వారు, యోగ



గురూజీ ఊటూరి చంద్ర శేఖర్ ఆధ్వర్యములో, కేక్ కట్ చేసి, ఓల్డ్ బస్సు స్టాండ్ సమీపంలో గల ఆనంద నిలయం, షెడ్యూల్ తెగల, బాలికల వసతి గృహంలో బాలికలకు అవసరమైన నిత్యావసర వస్తువులు, మరియు తిను బండారాలు, వారికవసరమైన మందులు, అందించారు. ఈకార్యక్రమంలో యోగ గురూజీ తో బాటు సత్య సాయి నిత్య యోగ సభ్యులు పాల్గొన్నారు.

### చిన్న ముల్కనూర్ యాదవ సంఘం
## అధ్యక్షుడిగా మర్రి రాజు యాదవ్
### కార్యదర్శిగా మర్రి ఐలయ్య యాదవ్ ఎన్నిక.

**చిగురుమామిడి నవంబర్ 23 ( ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి.





అధ్యక్షులుగా మర్రి రాజు యాదవ్, కార్యదర్శిగా మర్రి ఐలయ్య యాదవ్, డైరెక్టర్లుగా లెంకల మహేష్, బండ రాజ్ కుమార్, లెంకల నవీన్, భూస ఐలయ్య, బూస సతీష్ యాదవ్ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిని ప్రసన్నారెడ్డి తెలిపారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న కుల సంఘం సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రి కొమురయ్య,తేలు బాలయ్య,మర్రి రమేష్, కుంచం ఐలయ్య, లెంకల రాజు, మర్రి బక్కయ్య,మర్రి కొమురయ్య, మర్రి అనిల్, లెంకల కొమురయ్య, బూస చంద్రయ్య, జిల్లెల్ల బక్కయ్య, జిల్లెల్ల ఐలయ్య, జిల్లెల్ల శ్రీను, రవీందర్, బూసరాజు పాల్గొన్నారు.

### దివ్యాంగులతో కలిసి ఆటలు ఆడి
## వారిలో ఉత్సాహాన్ని నింపిన జెడ్పీ చైర్ పర్సన్

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల మినీ స్టేడియం లో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుంది. దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా వారి సొంత కాళ్లపై నిలబడాలని కోరుకుంటారని, వారికి కాస్త చేయూతనిస్తే ఎన్నో విజయాలు సాధిస్తారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. దివ్యాంగులను క్రీడల్లో సైతం ప్రోత్సాహిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఏటా 18 వందల కోట్లు ఖర్చు చేస్తూ ,రాష్ట్రంలో సుమారు 5 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని దివ్యాంగులకు రూ. 3,016 పింఛన్ ఇవ్వట్లేదన్నారు.తెలంగాణలో మాత్రమే ఇస్తున్నారు,ఈ ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగులకు అందిస్తున్న ప్రోత్సహాన్నీ, అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో మరింత ముందుకు వెళ్లాలన్నారు. దివ్యాంగులు జీవితంలో ఆత్మస్థైర్యంతో జీవించే విధంగా మనో ధైర్యాన్ని భగవంతుడు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ నరేశ్




రాష్ట్ర దివ్యంగుల సభ్యులు బండి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, దివ్యంగులు, పిఈటీ లు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ కాలపు పంట, అధికంగా దిగుబడి

- నూజివీడు సీడ్స్ పత్తి విత్తనాలు

**తరిగొప్పుల నవంబర్ 23 (ప్రజామంటలు):** అధిక సాంద్రత పద్ధతి ద్వారా అధికంగా దిగుబడి పత్తి సాగుపై ప్రదర్శన నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సంతోషి ఆధ్వర్యంలో మండలంలోని భోజ్య తండా గ్రామ శివారులోని భూక్య జూంలాల్ నాయక్ వ్యవసాయ బావి దగ్గర ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేయడం వలన ఒక ఎకరానికి సుమారు 25 వేల మొక్కలు నాటడం జరుగు తుందని, అధిక సాంద్రత పద్ధతిలో పెట్టడం వలన పత్తి ఒకేసారి ఏరుకోవచ్చని, ఎకరానికి సుమారు 10 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పంట కాలం తక్కువ రోజులు ఉండడంతో రెండో పంట వేసుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ పత్తి పంటాకాలము ఉండడం వలన గులాబి రంగు పురుగులు (జాజు రోగం) ఆశించకుండా మేలు రకమైన పత్తిని తీసుకోవచ్చని అన్నారు. పత్తి శాస్త్రవేత్త మధు శేఖర్ మాట్లాడుతూ%ొా%. పత్తిపై వచ్చే తెగులు వాటిపై తీసుకునే చర్యల గురించి యజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ ఎస్ఎస్ బీనా, ఏ.ఎస్.ఎం. మురళి, ఎస్.ఓ. కృష్ణ రావు, టి.ఎఫ్.ఏ. కృష్ణ, డిసిసి డైరెక్టర్ కేశిరెడ్డి



ఉపేందర్ రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, భోగ శ్రీనివాస్, రామరాజు, సమీప రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపాలిటీలోని మళ్ళీ మొదటికొచ్చిన డీజిల్ దోపిడి

- డీజిల్ తక్కువ పోసి ఎక్కువ పోసినట్లు లెక్కలు
- కౌన్సిలర్ జయశ్రీ ఆరోపణ



**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** అంటే గతంలో మీకు డీజిల్ అక్రమాలపై, అందులో పని చేస్తున్న ఔట్సోర్సింగ్, పర్మినెంట్ ఉద్యోగులు చేస్తున్న అవినీతిని గతంలో మీ దృష్టికి తెచ్చానని, ఈ ఉద్యోగులకు బంక్ యజమానుల మధ్య ఒప్పందం చేసుకుని డీజిల్ తక్కువ పోసి ఎక్కువ పోసినట్లు మున్సిపల్ లెక్కలలో చూపుతూ వ్యత్యాసం ఉన్న డీజిల్ కు సంబందించిన మొత్తాన్ని ఈ ఉద్యోగులకు ఇచ్చే విధంగా మాట్లాడుకోని మున్సిపల్ కు నష్టం చేస్తున్నారని, మేరు జోక్యం చేసుకుని కమిషనర్ కు ఆదేశాలు జారీచేయగా, ఔట్సోర్సింగ్, ఉద్యోగి స్థానంలో మరొక పర్మినెంట్ ఉద్యోగికి బాధ్యతలు అప్పచెప్పినా ఈ నష్టం ఇంకా జరుగుతూనే ఉందని 35 వ వారడ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ, మళ్ళీ కలెక్టర్ కు వినతీపత్రం అందించారు. అక్టోబర్ నెల డిజిల్ బిల్ 11 లక్షలు వచ్చినట్లు కొత్త కమీషనర్ ఇచ్చారని, ఈ రోజు నాకు తెలిసింది అంటే మళ్ళీ యదా పరిస్థితి ఏర్పడింది అన్నారు. కావున వీటిపై వెంటనే పూర్తిస్థాయి విచారణ జరిపించి సంబందిత అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, ఎవరు తప్పుచేస్తే వారి వద్ద నుండి వ్యత్యాసమున్న మొత్తాన్ని రికవరీ చేయాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## గాంధీ మెయిన్ గేట్ వద్ద తోపుడు బండ్లు...

- ఇబ్బందుల్లో జనాలు..
- ఫుట్ పాత్ ల పైనే దుకాణాల నిర్వహణ
- పట్టించుకోని సంబందిత అధికారులు
- అంబులెన్స్ లకు రాకపోకలకు ఇబ్బంది

**సికింద్రాబాద్ నవంబర్ 23 ( ప్రజామంటలు):** డేలీ బీజీగా ఉండే గాంధీ ఆసుపత్రి ఆవరణలోని మెయిన్ గేట్ కు ఇరువైపులా ఫుట్ పాత్ లపై వెలసిన తోపుడు బండ్లు అంబులెన్స్ లు, విజిటర్లకు ఇబ్బందిగా మారాయి. గాంధీ ఆసుపత్రి కి నిత్యం వేలాది మంది పేషంట్లు, వారి సహాయకులు వస్తూ,పోతుంటారు. నిత్యం వేలాది మందితో ఆసుపత్రికి వెళ్ళే దారులు, పరిసరాలు కిక్కిరిసిపోతుంటాయి. అలాగే ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడే బాధితులను వివిద ప్రాంతాల నుంచి అంబులెన్స్ ల్లో గాంధీకి తీసుకువస్తుంటారు. ఈ నేపధ్యంలో గాంధీ ఆసుపత్రి మెయిన్ గేట్కు ఇరువైపులా ఫుట్ పాత్ లపై కొందరు అక్రమంగా టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. తోపుడు బండ్ల వద్ద కొందరు వాహనాలు పార్క్ చేస్తుండటంతో అంబులెన్సుకు, విజిటర్స్



వాహనాలకు ఇబ్బందిగా మారింది. సంబందిత అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### లింగాల ఘనపూర్ లో
## విహెచ్‌పిఎస్ 15వ ఆవిర్భావ దినోత్సవం

**జనగామ నవంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి, ఎం.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య అధ్యక్షత వహించగా మండల కన్వీనర్ గద్దం సోమరాజు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎం.ఎస్ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఎస్.పి. నియోజకవర్గ ఇంచార్జి సందేన రవీందర్ మాదిగలు మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కొనసాగిన వికలాంగ సంక్షేమ శాఖను కేసీఆర్ స్త్రీ-శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసి వికలాంగ సమాజానికి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగ సమాజం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బోయిని సాయిలు గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి గంగదేవి లక్ష్మయ్య ముదిరాజ్, నాయకులు పోరెడ్డి భూపాల్ రెడ్డి, కర్రె మల్లయ్య కుర్మ, మహేశ్వరం అనసూర్య పద్మశాలి, గట్టగళ్ల



కొమురయ్య, రాగల్ల రామయ్య, బాకీ మల్లయ్య, నేతలు ప్యాట ముత్తయ్య, కడవేరుగు సోమ నర్సయ్య, మోత్కుపల్లి ఆగయ్య, ప్యాట పవన్, జగిల్లపురం అబ్బులు, బోయిని శ్రీను, ప్యాట సాయితేజ, ప్యాట మహేందర్, సోమ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలకే పల్లె దవాఖానలు

**చిగురుమామిడి నవంబర్ 23 (ప్రజామంటలు):** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె దావఖానాలు ఏర్పాటు చేసిందని బొమ్మనపల్లి పల్లె దావఖాన వైద్యాధికారి రాచమళ్ళ కార్తీక్ తెలిపారు. బుధవారం బొమ్మనపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల లోపు



పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భవతులకు టెటనస్ డిప్తిరియా టీకాలను వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చిన్న చిన్న అనారోగ్యాలకు గ్రామీణ ప్రాంతవాసులు పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, పెద్ద ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఇకపై సొంత గ్రామంలోనే వైద్యసేవలు పొందొచ్చని, గ్రామీణ ప్రాంతప్రజల ఆరోగ్యం కోసమే ప్రభుత్వం ఆరోగ్య ఉప కేంద్రాల్లో పల్లె దావఖన వైద్యులను నియమించిందని తెలిపారు. ఈ ఆరోగ్య ఉప కేంద్రంలో బీపి, షుగర్ టెస్టులు చేస్తామన్నారు. ప్రతిరోజు నలభై మంది రోగులకు ఓపి చూస్తామని తెలిపారు. ఇక్కడ రెండవ ఏఎన్ఎం గాలిపెల్లి స్వరూప, ఆశా కార్యకర్తలు కొంకట లింగవ్వ, కొంకట సుగుణ, మిట్టపల్లి సుజాత ఉన్నారు.

### జగిత్యాల నలంద హైస్కూల్ లో
### షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినిలను అవగాహన కార్యక్రమం

**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు నలంద హైస్కూల్, జగిత్యాల లో షీ టీం ఆధ్వర్యంలో



విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా... జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు 'షీ టీం' ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, 1. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అఫ్ ఉమెన్, 2. నేచర్ అఫ్ హరస్మెంట్, 3. హౌ టు అప్రోచ్ షీ టీమ్, 4. ఉమెన్ ట్రాఫికింగ్, 5. గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, 6. చైల్డ్ మ్యారేజ్, 7. డైలీ 100 ఇన్ ఎమర్జెన్సీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్, ఎఎస్ఐ వా లీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు
## ప్రభుత్వ ఆర్థిక సహకారం

**జమ్మికుంట (ప్రజామంటలు):** అగ్రి ప్రమాద బాధితులకు ఎక్స్ గ్రేషియా చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ మమతా ప్రసాద్, ప్రమాదవశాత్తు



జమ్మికుంట మండలం నగురం గ్రామానికి చెందిన దండవుల రాధ మరియు చల్ల పద్మ గార్ల ఇండ్లు రెండు నెలల క్రితం అగ్ని ప్రమాదంలో ఇండ్లు కాలిపోయినందున బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం కింద మంజూరైన చెక్కులను మండల ప్రజా పరిషత్ ఆఫీసులో బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎమ్మార్వో బండి రాజేశ్వరి, వైస్ ఎంపీపీ తిరుపతిరావు, సర్పంచ్ పద్మా రాజేశ్వరరావు మరియు బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి సదానంద%శీ% పాపక్కపల్లి సర్పంచ్ ఖాట్మండీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బొమ్మకల్ గ్రామ అభివృద్ధి పనుల మంజూరికై జిల్లా వైస్ చైర్మన్ కు
### వినతి పత్రం సమర్పించిన సుధీర్ గౌడ్, రవితేజ

**సైదాపూర్ నవంబర్ 23 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి గతంలో ఎంపీటీసీ ఏడుకొండ ఇందిరా వినతి మేరకు రెండు హై మాస్ లైట్లను పేరాల గోపాల్



రావు జెడ్పి వైస్ చైర్మన్ మంజూరి ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ అలాగే తన యొక్క జెడ్పి నిధుల నుండి మరో రెండు, (శివాలయం, బతుకమ్మ (గ్రౌండ్) నందు హై మాస్ లైట్లను ఇవ్వాలని కోరగా రాబోవు నెలలో తప్పక ఇస్తానని హామీ ఇచ్చినారు. అలాగే ఎస్సి కాలనీ బిటి రోడ్ నుండి వడ్డెర కాలనీ వరకు సిసి రోడ్ మంజూరి ఇస్తానని హామీ ఇచ్చినారు.

# యువత దేశ రక్షణలో రాణించాలి

**- ప్రిన్సిపాల్ నీలి వాసవి**

**కోరుట్ల టౌన్ నవంబర్ 23 (ప్రజామంటలు):** యువత దేశ రక్షణలో రాణించాలని, యువత దేశ సేవ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీలి వాసవి అన్నారు. బుధవారం టాస్క్ %౨% కెరియర్ కౌన్సెలింగ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు అగ్నివీర్ వాయు (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)




పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టాస్క్ కో– ఆర్డినేటర్ రాజశేఖర్, కరీర్ గైడెన్స్ సెల్ ప్లేస్మెంట్ ఆఫీసర్ నాగరాజులు యువతకు అగ్నివీర్ వాయు (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)పై అవగాహన కల్పించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నిపథ్ రిక్రూట్మెంట్ స్కీమ్ కింద ఎంపికైన ఐ.ఏ.ఎఫ్ అగ్నివీర్లు 4 ఏళ్ల పాటు దేశానికి సేవ చేస్తారని తెలిపారు. యువకులు దేశ సేవవైపు అడుగులు వేయాలని అందుకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్లో Agnipathvayu.cdac.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు, ఎంపిక, రిక్రూట్మెంట్ ప్రక్రియ సమాచారాన్ని తెలుసుకోవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డా. బూర్ల నరేష్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ నవంబర్ 23 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలంలోని నూతన బస్టాండ్ ఆవరణలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర



అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 55 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు అనంతరం బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు జెరుపోతు రాజు మాట్లాడుతు భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విరజిల్లలని అని అన్నారు, తన ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి బహుజన సమాజ్ పార్టీ కోసం బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల నాయకులు కనకం అరుణ్ కుమార్, లంక దాసరి హరీష్, మొలుగు రాజకుమార్, లంక దాసరి అరవింద్, ఆడెపు రాజకుమార్, ఎల్కపెల్లి అఖిల్, కొమ్ముల నితిన్, కదిరే అన్వేష్, కొమ్ముల వంశీ, కదిరే సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల మార్కెట్ ను పరిశీలించిన

# ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్


**జగిత్యాల నవంబర్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి అధ్యక్షత జరిగిన సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం మార్కెట్ లో లక్ష స్కేర్ ఫీట్ వైశాల్యంలో నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ ను పరిశీలించిన



ఎమ్మెల్యే, ట్రేడర్ లకు, రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అని వచ్చే సీజన్ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని అన్నారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.... ధాన్యాన్ని తప్ప తాలు లేకుండా చూడాలని, కటింగ్ చేస్తే సహించేది లేదని అన్నారు. రైతులు కేంద్ర వైఖరిని ఖండించాలని బియ్యం ఎగుమతి పై 20 శాతం సెస్, నూకల ఎగుమతి నిషేదం రైతులకు, వ్యాపారులకు శాపంగా మారిందని రైతులు ఎక్కడికక్కడ ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆసిఫ్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ పాలక వర్గం,అధికారులు పాల్గొన్నారు.

# నరసింహుని సన్నిధిలో రాజేశం గౌడ్

**ధర్మపురి నవంబర్ 23 (ప్రజామంటలు):** రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ గొడిసెల రాజేశం గౌడ్ బుధవారం ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించారు. కార్తీక మాసం సందర్భంగా గోదావరి నదిలో సతీ, కుటుంబ సమేతంగా సమేతులై మంగళ స్నానాలు ఆచరించి సంకల్ప యుక్త పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం సాంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం



పలికిన అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా, దేవస్థానం పునరుద్ధరణ కమిటీ ఛైర్మన్ ఇందారపు రామయ్య, సభ్యులు శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం అందజేసినారు. కార్యక్రమంలో దేవస్థానం రెనవేషన్ కమిటి సభ్యులు అక్కనపల్లి సురేందర్, ఇనగంటి రమ వెంకటేశ్వరరావు, సంగెం సురేశ్, అర్చకులు సిబ్బంది, పాల్గొన్నారు. దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి గురించి స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్ అడిగి తెలుసుకున్నారు.

# సిబిఐ అధికారి పాత్రలో ప్రియమణి



'పరుత్తివీరన్' చిత్రం ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న హీరోయిన్ ప్రియమణి . పదేళ్ల తర్వాత మళ్లీ 'డీఆర్ 56' అనే తమిళ చిత్రంలో నటించింది. హరహర పిక్చర్స్ బ్యానరుపై నిర్మించగా తమిళ, తెలుగు, మలయాళ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ చేయనున్నారు. కథ, స్క్రీన్ప్లే, నిర్మాణం చేపట్టిన ప్రవీణ్ రెడ్డి హీరోగా నటించారు. రాజేష్ ఆనంద్ లీలా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆడియో రిలీజ్ తాజాగా జరిగింది. ఈ సందర్భంగా ప్రియమణి మాట్లాడుతూ.. 'చారులత' సినిమా తర్వాత నేను తమిళంలో నటించే చిత్రం ఇదే. ఈ స్టోరీని దర్శకుడు చెప్పగానే ఆశ్చర్యపోయాను. ఇది నిజంగా జరిగిన, జరుగుతున్న వాస్తవ సంఘటన. సమాజంలో ఈ విధంగా కూడా జరుగుతుందా? అని ఆశ్చర్యపోయాను. పైగాఈ చిత్రంలో నేను నటించడానికి రెండు ప్రధాన కారణాలున్నాయి. వాటిలో ఈ చిత్రంలో సీబీఐ అధికారి పాత్రలో నటిస్తున్నాను. రెండో కీలకమైన పాత్ర ఒక శునకానిది. అందుకే ఇందులో నటించేందుకు ఒప్పుకున్నాను' అని అన్నారు. నిర్మాత ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో ప్రియమణి నటించేందుకు అంగీకరించడంతో చాలా సంతోషం వేసింది. అందుకే నేనే స్వయంగా తెరకెక్కించాలన్న నిర్ణయం తీసుకున్నా. మన జీవితంలో జరిగే పలు సంఘటలన సమూహారమే ఈ చిత్ర కథ' అని తెలిపారు. దర్శకుడు రాజేష్ ఆనంద్ లీలా మాట్లాడుతూ.. 'ఇది ఒక యూనివర్శల్ స్జబెక్ట్. తమిళ, తెలుగు భాషల్లో ఒకేసారి సీన్లు చిత్రీకరించినప్పటికీ వేర్వేరుగా షూట్ చేశాం' అని తెలిపారు.



## రీ రిలీజ్ కానున్న

# రజనీకాంత్ బాబా చిత్రం

రజినీకాంత్ లాంటి స్టార్ నుండి సినిమా వస్తోందంటే అభిమానుల ఆనందాన్ని అంచనా వేయలేం. అలాంటి ఫ్యాన్స్కు ఓ గుడ్ న్యూస్. వచ్చే నెలలో ఆయన నటించిన సినిమా ఒకటి విడుదల కాబోతోంది. అయితే ఇది తలైవా కొత్త సినిమా కాదు.. ఇరవై ఏళ్ల క్రితం వచ్చిన 'బాబా'. రీ రిలీజ్ రూపంలో మరోసారి ప్రేక్షకుల ముందుకొస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోల సూపర్ హిట్ సినిమాలన్నీ ఇటీవల మళ్లీ విడుదలై భారీ వసూళ్లను రాబడుతోన్న విషయం తెలిసిందే.కాకపోతే అప్పట్లో భారీ అంచనాలతో వచ్చిన 'బాబా' డిజాస్టర్గా నిలిచింది. అయితే రజినీ స్టైల్ అండ్ స్వాగ్, 'బాబా కౌంట్ స్టార్ట్' అంటూ ఆయన చెప్పిన డైలాగ్స్ అభిమానుల చేత విజిల్స్ వేయించాయి. రెహమాన్ మ్యూజిక్ మరో హైలైట్. అందుకే రీ రిలీజ్లో కచ్చితంగా ఆకట్టుకుంటుందనే నమ్మకంతో ఉన్నారు టీమ్. డిసెంబర్ 12న రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసేందుకు చేస్తున్నారు. సినిమాను డిజిటల్గా క్వాలిటీ పెంచడంతో పాటు రీ ఎడిట్ కూడా చేస్తున్నారు. ఇక ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్' చిత్రంలో నటిస్తున్నారు రజినీకాంత్. మరోవైపు లైకా ప్రొడక్షన్స్లో మరో రెండు సినిమాలకు కమిట్ అయ్యారు

# మాల్దీవుల్లో రష్మి అందాల ఆరబోత

ముందు సినిమాల్లో ట్రై చేసి ఆ తర్వాత స్మాల్ స్క్రీన్ కి షిఫ్ట్ అయ్యింది అందాల భామ రష్మి గౌతం. జబర్దస్త్ కి పర్మినెంట్ యాంకర్ గా ఫిక్స్ అయిన రష్మి అడపాదడపా సినిమాలు కూడా చేస్తుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే రష్మి మూగ జీవుల మీద తన ప్రత్యేక ప్రేమ చూపిస్తుంది. వీటితో పాటుగా ఫోటో షూట్స్తో కూడా రష్మి హంగామా చేస్తుంది. లేటెస్ట్గా రష్మి మాల్దీవ్స్లో ఎంజాయ్ చేస్తుంది. అదేంటో అక్కడికి వెళ్లిన ప్రతి భామ ఒంటి మీద బట్టలు నిలబడవనేలా చేస్తుంటారు. లేటెస్ట్ గా యాంకర్ రష్మి కూడా పైన వైట్ షర్ట్ మాత్రమే వేసుకుని కింద ప్యాంట్ లేకుండా ఫ్రీ షో చేస్తుంది. ఇప్పటివరకు రష్మి ఈ రేంజ్ లో ఎప్పుడూ రెచ్చిపోలేదు. మడి కట్టుకు కూర్చుంటే అవకాశాలు ఎలా వస్తాయి. తమలో ఉన్న క్వాలిటీస్ అన్ని బయట పెట్టాల్సిందే. అందుకే భామలంతా ఇలా రెచ్చిపోయి మరి గ్లామర్ షో చేస్తున్నారు. తాజాగా రష్మి కూడా ఆ లిస్ట్ లో చేరింది. తొడల అందాలతో ఫాలోవర్స్ ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది అమ్మడు. రష్మి లో సడెన్ గా ఈ మార్పు ఏంటని ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. రీసెంట్ గానే నందు హీరోగా వచ్చిన బొమ్మ బ్లాక్ బస్టర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన రష్మి ఛాన్స్ వస్తే ఎలాంటి పాత్రలో అయినా నటించాలని చూస్తుంది. ప్రస్తుతం మాల్దీవ్స్లో అమ్మడి రచ్చ ఫాలోవర్స్ ని విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతేనా అక్క నువ్విలా రెచ్చిపోతే సుధీర్ బావ ఫీల్ అవుతాడు అంటూ కొందరు సరదా కామెంట్స్ పెడుతున్నారు. ఇంకా కొందరైతే మనకెందుకు రష్మి ఈ ఎక్స్ పోజింగ్ లు.. నువ్వు జబర్దస్త్ యాంకరింగ్ చేసుకో చాలు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైనా రష్మి హాట్ షో సోషల్ మీడియాలో డిస్కషన్స్ కి దారి తీసింది. తప్పకుండా రష్మి ఈ ఫోటోల వల్ల మరింత మైలేజ్ సంపాదిస్తుందని చెప్పొచ్చు.







## నాగార్జున నిర్మాతగా

# అడవిశేషుతో సినిమా

నటుడు,నిర్మాత నాగార్జున డబ్బు విషయంలో చాలా జాగ్రత్తగా ఆలోచిస్తాడని.. ఆయనది బిజినెస్ మైండ్ చాలా అద్భుతంగా ఉంటుంది అని కూడా చాలామంది చెబుతూ ఉంటారు. అందుకే ఇద్దరి కొడుకులను బయట సంస్థలతోనే లాంచ్ చేయించాడు. అయితే నాగార్జున ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియోస్ లో కొడుకుల కంటే ముందే బయట హీరోతో ఒక బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా చేసేందుకు అగ్రిమెంట్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. అక్కినేని ఫ్యామిలీలో ఇప్పుడు నాగచైతన్య మీడియం రేంజ్ సినిమాలతో వెళుతుండగా అక్కినేని అఖిల్ ఏజెంట్ సినిమాతో మొదటి పాన్ సారి పాన్ ఇండియా వరల్డ్ లోకి అడుగు పెట్టబోతున్నాడు. ఇంకా వీరు అనుకున్నంత స్థాయిలో మార్కెట్ అయితే పెంచుకోలేదు. అయితే తప్పకుండా పాన్ ఇండియా మార్కెట్లోకి నిలదొక్కుకోవాలని మాత్రం అడుగులు వేస్తున్నారు అనిపిస్తోంది. ఇక నాగార్జున కూడా సొంత ప్రొడక్షన్ కు మంచి బ్రాండ్ ఇమేజ్ ఉంది కాబట్టి తప్పకుండా వారితో పాన్ ఇండియా సినిమా చేసే అవకాశం అయితే లేకపోలేదు. అయితే ఇంట్లో ఇద్దరు హీరోలు ఉన్నప్పటికీ కూడా నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్లో మొదటి పాన్ ఇండియా సినిమాను బయట హీరోలతో చేయడానికి ఒప్పుకున్నట్లు క్లారిటీ వచ్చేసింది. ఆ హీరో మరెవరో కాదు. ఇప్పుడు వరుస సినిమాలతో సక్సెస్ అందుకుంటున్న అడివి శేష్. ఈ విషయంలో అతనే అధికారికంగా క్లారిటీ ఇచ్చేసాడు. ఇప్పటికే మహేష్ బాబు జిఎంబి ప్రొడక్షన్లో మేజర్ అనే సినిమాతో ఫ్యాన్ ఇండియా సక్సెస్ అందుకున్న శేష్ ఇప్పుడు నాని ప్రొడక్షన్ లో హిట్ 2 సినిమాతో రెడీ అవుతున్నాడు. ఇక భవిష్యత్తులో అన్నపూర్ణ స్టూడియోస్ లో కూడా ఒక పాన్ ఇండియా సినిమా చేయాలని చేయబోతున్నట్లు చెప్పేశాడు. మరి ఈ సినిమాతో నాగార్జున ఎలాంటి రిజల్ట్ అందుకుంటాడో చూడాలి.

## మోహన్బాబు ట్వీట్..

# చిరంజీవి రీ ట్వీట్

టాలీవుడ్ స్టార్ హీరో చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు దక్కిన విషయం తెలిసిందే. ఆయన ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్–2022గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గోవాలో జరుగుతున్న 53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో చిరంజీవి ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్కు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. 'మై డియర్ చిరంజీవి. గోవాలో జరుగుతున్న ఇఫీ కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోబోతున్నందుకు అభినందనలు. షిర్డీ సాయిబాబా ఆశీస్సులతో మీరు ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అంటూ ట్వీట్ చేశారు. మోహన్ బాబు ట్వీట్కు చిరంజీవి స్పందించారు. 'థ్యాంక్యూ మిత్రమా' అంటూ రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# బాలయ్య వీరసింహారెడ్డిపై భారీ అంచనాలు

అఖండ' వంటి భారీ విజయం తర్వాత 'వీరసింహా రెడ్డి' సినిమాతో నందమూరి బాలకృష్ణ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. అవుట్ అండ్ అవుట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'క్రాక్' ఫేం గోపిచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ చివరిదశలో ఉన్న ఈ



చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం వరుస అప్డేట్లను ప్రకటిస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అప్డేట్ను మేకర్స్ ప్రకటించారు. స్వర మాంత్రికుడు ఎస్.ఎస్ థమన్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అప్డేట్ను ప్రకటించాడు. త్వరలోనే ఫస్ట్ సాంగ్ను రిలీజ్ చేస్తున్నట్లు ట్వీట్ చేసాడు. 'అఖండ' మ్యాజిక్ రిపీటవుతుంది అంటూ నెటీజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలయ్య డ్యూయల్ రోల్లో కనిపించనున్నాడు. బాలకృష్ణకు జోడీగా శృతిహాసన్ నటిస్తుంది. కన్నడ యాక్టర్ దునియా విజయ్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు భారీ స్థాయిలో బిజినెస్ జరిగిందని సమాచారం. ప్రీ రిలీజ్ బిజినెస్ ద్వారానే నిర్మాతలకు రూ.140 కోట్ల వరకు వచ్చాయని టాక్.

# హిట్ చిత్రంపై పెరుగుతున్న క్రేజ్ డిసెంబర్ 2న విడుదలకు సన్నాహాలు

ఎలాంటి అంచనాల్లేకుండా రిలీజై అనూహ్య విజయం సాధించిన చిత్రాల్లో 'హిట్' ఒకటి. విశ్వక్సేన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి సైలేష్ కొలను దర్శకత్వం వహించాడు. దర్శకుడిగా సైలేష్కు డెబ్యూ సినిమానే అయినా.. తన టేకింగ్, విజన్తో ప్రేక్షకులను సినిమా లాస్ట్ వరకు సీట్లలోనే కూర్చోబెట్టాడు. ఈ చిత్రంతో ప్రొడ్యూసర్గా నానికి భారీ హిట్ వచ్చింది. కాగా రెండేళ్ళ తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కింది. సీక్వెల్లో అడివిశేష్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ను రిలీజ్ చేసింది. ఫస్ట్ ఫ్రేమ్ నుండి లాస్ట్ ఫ్రేమ్ వరకు ట్రైలర్ ఉత్కంఠ భరితంగా సాగింది. పోలీసులకు చిక్కకుండా వరుస హత్యలు చేస్తున్న హంతకుడిని అడివిశేష్ ఎలా పట్టుకున్నాడు అనే నేపథ్యంలో చిత్రం తెరకెక్కింది. ట్రైలర్ మొత్తం ఆసక్తికరంగా సాగింది. ట్రైలర్ ప్రారంభంలో ఒక అమ్మాయినే హత్య చేశారు అని అందరూ అనుకుంటుండగా.. చివర్లో తల ఒకరిది, కాళ్ళు ఒకరివి, చేతులు ఒకరివి అంటూ రివీల్ చేయడం గూస్బంప్స్ తెప్పిస్తుంది. జాన్ స్టీవర్ట్ నేపథ్య సంగీతం థ్రిల్ ఫీల్ను కలిగిస్తుంది. మణికందన్ కెమెరా విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ట్రైలర్తోనే సినిమాపై విపరీతమైన ఆసక్తి పెరిగింది. సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం హిట్ యూనివర్స్లో భాగంగా రూపొందింది. అడివిశేష్కు జోడీగా మీనాక్షీ చౌదరీ నటిస్తుంది. కోమలి ప్రసాద్, రావు రమేష్ కీలకపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్పై హీరో నాని, ప్రశాంత్ తిపిరనేని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com